సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 112 | వెల : 4 | సోమవారం 07 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## రామయ్యకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రేవంత్



**భద్రాచలం :** భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రిగా భద్రాచలం సీతా రాముల కళ్యాణంకు విచ్చేసారు.కాగా ,భద్రా చలంలో అభిజిత్ సుముహుర్తమున శ్రీ సీతారా ముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే రాములోరి కళ్యాణోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆయన సతీమణి గీత తో కలిసి హాజరయ్యారు. అనంతరం స్వామి వారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వేద పండితులకు అందజేశారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించుకుని వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ మేరకు సీఎం దంపతులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.దర్శనం తర్వాత మిథిలా స్టేడియం ప్రాంగణం చేరుకున్నారు. కళ్యాణ ద్వారం

వివరాలు 2లో

# డిలిమిటేషన్‌పై మా భయాలను పరిహరించాలి

- తమిళనాడు హకుల రక్షణకు పార్లమెంట్‌లో తీర్మానం ఆమోదించాలి
- ప్రధాని మోడీకి ఊటీ సభలో స్టాలిన్ డిమాండ్



**ఉదకమండలం :** ప్రతిపాదిత డిలిమిటేషన ప్రక్రియకు సంబంధించిన తమిళనాడు ప్రజల భయాలను ప్రధాని నరేంద్ర మోడీ పరిహరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆదివారం కోరారు. ఉదకమండలంలో ఒక అధికారిక కార్యక్రమంలో స్టాలిన్ మాట్లాడుతూ, తమిళనాడు హక్కులను ఏమాత్రం నియంత్రించరన్న హామీతా పార్లమెంట్‌లో ఒక తీర్మానాన్ని ఆమోదించేలా మోడీ చూడాలని అన్నారు. ఉదకమండలంలో కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించి, కొత్త పథకాలను ప్రకటించిన తరువాత స్టాలిన్ ప్రసంగిస్తూ, ప్రతిపాదిత డిలిమిటేష న్‌కు సంబంధించిన ఆందోళనలతో ఒక వినతిపత్రం సమర్పణకు ప్రధానితో భేటీకి సమయం కోరానని తెలియజేశారు.' డిలిమిటేషన్‌పై వినతి సమర్పణకు ఒక అపాయింట్ మెంట్ కోరాం, నేను ఈ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొం టున్నందున ప్రధానితో సమా వేశంలో పాల్గొన లేని నా అశక్తత గురించి ఆయనకు తెలియజేసి, మా మంత్రులు తంగం

వివరాలు 2లో

## కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా కాపాడుకుందాం

● విద్యార్థులకు, పర్యావరణ ప్రేమికులకు,ప్రజలకు కెటిఆర్ బహిరంగ లేఖ ● హెచ్‌సియు విద్యార్థుల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం అపవాదులు ● విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర ● యూనివర్సిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ చేస్తున్న కుట్రలపై మండిపాటు ● నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయి ● కంచె గచ్చిబౌలి కోసం కదిలి వచ్చిన విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కెటిఆర్ ధన్యవాదాలు



**హైదరాబాద్,ఏప్రిల్ 06:**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్నదని ఆరోపించారు. హెచ్‌సియు విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతం అని కొనియాడారు. పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కెటిఆర్

వివరాలు 2లో



## ట్రంప్ 10 శాతం కొత్త టారిఫ్ వసూలు ప్రారంభం

- ప్రపంచ వర్తక నిబంధనల ఛేదన

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా అనేక దేశాల నుంచి దిగుమతులపై విధించిన పది శాతం టారిఫ్ వసూలును యుఎస్ కస్టమ్స్ ఏజెంట్లు శనివారం ప్రారంభించారు. 57 పెద్ద వాణిజ్య భాగస్వాముల నుంచి సరకులపై అధిక సుంకాల విధింపు వచ్చే వారం మొదలు కానున్నది. యుఎస్ దిగుమతిదారులు చెల్లించిన తొలి పది శాతం 'బేస్‌లైన్' టారిఫ్ శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత అంటే 12.01 (ఇటి స్థానిక

వివరాలు 2లో

## దమ్ముంటే బీసీ బిల్లుపై మోదీని ఒప్పించాలి

- బండిసంజయ్‌కు మహేశ్‌కుమార్ గౌడ్ సవాల్



**హైదరాబాద్, ఏప్రిల్ 6 :** దమ్ముంటే బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీని ఒప్పించాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కు పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. బండిసంజయ్ దిగజారి వ్యాఖ్యలు చేయడం మంచిపద్ధతి కాదని మండిపడ్డారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు

వివరాలు 2లో



## బలం లేని చోట బిజెపి ఎలా గెలుస్తుంది?

● ఒప్పందంలో భాగమే ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి పోటీ
● తాము బిజెపికి మద్దతివ్వం : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌తో ఒప్పందంలో భాగంగానే బిజెపి నామినేషన్ వేసిందని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హైదరాబాద్ స్థానిక సంస్థలకు ఉన్న మొత్తం 112 ఓట్లలో బిజెపికి కేవలం

వివరాలు 2లో

## జల వివాదాలపై గట్టి వాదనలు ఉండాలి

● ఈనెల 15,16 తేదీలలో ట్రిబ్యునల్ ఎదుట వాదనలు
● లీగల్ టీమ్‌కు ప్రభుత్వ సంపూర్ణ సహకారం
● అధికారులు, న్యాయవాదులు సమన్వయంతో ఉండాలి
● సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్:** కృష్ణా నదీజలాశయాల విషయం లో తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యా యంపై కృష్ణా ట్రిబ్యునల్ -2 ముందు తెలంగాణ తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదుల బృందానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం నీటిపారుదల శాఖ కార్యాలయం జలసౌధలో నీటిపారుదల ఉన్నతా ధికారులు, న్యాయవాదుల ప్రతినిధుల బృందం తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల సలహాదారు ఆదిత్యానాథ్‌దాస్, ఇంజి నీరింగ్ ఇన్ చీఫ్(ఇఎన్‌సి)లు అనిల్ కుమార్, విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్య నాథన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర జల వివాదాలను పరిష్కరిం చేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు

వివరాలు 2లో



## అహ్మదాబాద్‌కు సీఎం రేవంత్ !

- ఏఐసీసీ, సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరు

**హైదరాబాద్:**గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండు రోజులపాటు జరగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి వెళుతున్నారు.పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, బుధవారం ఏఐసీసీ భేటీ జరగనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ రెండు కీలక సమావేశాల్లో పార్టీ బలోపేతం, త్వరలో జరిగే బీహార్, తమిళనాడు ఎన్నికల్లో రచించాల్సిన

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రామయ్యకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

వద్ద పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,కొండ సురేఖ ఎమ్మెల్యేలు తెల్లం, కోరం,పాయం తదితరులు స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ అయ్యర్, జిల్లా కలెక్టర్ జితేష్,ఎస్పీ రోహిత్ రాజ్ వారితో ఉన్నారు.ఇక తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున చైర్మన్ బీఆర్ నాయుడు భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలను సమర్పించారు.అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సరేఖ, సీఎస్ శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.ఈ కళ్యాణో త్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఆయన సతీమణి, కుమారునితో హాజరయ్యారు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, సీఎస్ శాంతికుమారి దంపతులు, దొంతు మాధవ రెడ్డి ఎమ్మెల్యే సైతం కళ్యాణానికి విచ్చేసిన వారిలో ఉన్నారు.

## దమ్ముంటే బీసీ బిల్లుపై మోదీని ఒప్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

మొహం చాటేశారని విమర్శించారు. సొంత పార్టీ నేతలే సంజ య్ వైఖరిపై గుర్రుగా ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్రమంత్రి అన్న సంగతి మర్చిపోయి దిగజారుడు వ్యాఖ్యలు చేయవద్దని.. బాధ్యత గల కేంద్రమంత్రిగా వ్యవహరించాలని హితవు పలికా రు. బండి సంజయ్ ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రబ్బరు స్టాంప్ సీఎంలా మారారని వ్యాఖ్యానించారు. క్యాబినెట్ విస్తరణ ఏఐసీసీ చేతిలో ఉండటమేంటని, సచివాలయం నుంచి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రివ్యూ చేయడమేంటని ప్రశ్నించారు.

## అహ్మదాబాద్‌కు సీఎం రేవంత్ !

(మొదటి పేజీ తరువాయి)

వ్యూహంపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో సమావేశాలను ఏర్పాటు చేశారు. 1885 డిసెంబర్ 28న జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించాక 1902వ సంవత్సరం డిసెంబర్ 23 నుంచి మూడు రోజుల పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన అహ్మదాబాద్‌లో తొలిసారిగా ఏఐసీసీ సమావేశాలు జరిగాయని, 1907 డిసెంబర్ 26 నుంచి రెండు రోజులపాటు గుజరాత్‌లోని సూరత్‌లో రెండోసారి పార్టీ సమావేశం జరిగిందని తెలిపారు. 1921లో మూడోసారి అహ్మదాబాద్‌లోని అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు జరగడం విశేషమన్నారు. 1938 ఫిబ్రవరి 19 నుంచి మూడు రోజుల పాటు నాలుగోసారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన కూడా గుజరాత్‌లో పార్టీ సమావేశాలు జరిగాయని చెబుతున్నారు.గుజరాత్‌లోని భవనగర్‌లో 1961లో పార్టీ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన ఐదవసారి సమావేశాలు నిర్వహించారు. ఆరవసారి కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండు రోజులపాటు కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాలను ఏర్పాటు చేసింది.

## బలం లేని చోట బిజెపి ఎలా గెలుస్తుంది?

(మొదటి పేజీ తరువాయి)

27 ఓట్లు మాత్రమే ఉన్నాయని, బిఆర్ఎస్ - 23, కాంగ్రెస్ -13, ఎంఐఎం -49 ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. తమకు బలం లేకపోవడం వల్లే బరిలో నిలవలేదని పొన్నం పేర్కొన్నారు. అప్పుడు బిజెపి గెలుపు ఎలా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థిని పెట్టలేదని, తాము బిజెపికి మద్దతిచ్చే పరిస్థితి లేదని, ఆ పరిస్థితి రాదని పొన్నం ప్రభాకర్ తెలిపారు.తాము తటస్థంగా ఉన్నామని, అలా అని ఏ పార్టీకి మద్దతు తెలపడం లేదన్నారు. అలాంటప్పుడు బిఆర్ఎస్ బిజెపి కి మద్దతు తెలుపుతుందా అని ఆయన ప్రశ్నించారు. మీ ఇద్దరి రాజకీయ అవగాహన మేరకే నామినే షన్ వేశారా ?, బిజెపి ఎలా గెలుస్తుంది ? , క్రాస్ ఓటింగ్ ఎంకరేజ్ చేస్తున్నారా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వైఖరి పై ఆ పార్టీ ఎంఎల్ఎ రాజసింగ్ విమర్శల నేపథ్యంలో కిషన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకునికి బినామీ గా వ్యవహరిస్తున్నారని ప్రజల్లో చర్చ జరుగుతోందని తెలిపారు. .ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థిని పెట్టకుండా బిజెపికి లోపాయికారి ఒప్పందంతో మద్దతు తెలిపిందని, ఇప్పుడు కూడా బిజెపి కి ఇంటర్నల్ గా మద్దతు తెలిపేలా అవగాహన ఒప్పందం కుదుర్చుకుం టున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

## డిలిమిటేషన్‌పై మా భయాలను పరిహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెన్నరసు, రాజా కన్నప్పన్‌లను పంపాను. ఈ సమావేశం ద్వారాను, మీ ద్వారాను డిలిమిటేషన్ భయాలను పరిహరించ వలసిం దిగా ప్రధానికి ఇందు మూలంగా విజ్ఞప్తి చేస్తున్నాను' అని స్టాలిన్ సభికులతో చెప్పారు. 'ఈ విషయమై పార్లమెంట్‌లో ఒక తీర్మానం ఆమోదించేలా కూడా మీరు (మోడీ) చూడాలి. ఇది (డిలిమిటేషన్) పార్లమెం టరీ సీట్ల తగ్గింపునకు దారి తీయడమే కాకుండా మా భవిష్యత్తు గురించి కూడా ఇది ఆందోళనకరం అవుతోంది' అని ఆయన చెప్పారు. 'పుదుచ్చేరి సహా 40 పార్లమెంటరీ సీట్లు ఉంటాయి. కానీ అధికార బిజెపి ప్రభుత్వం డిలిమిటేషన్ మా గొంతు నొక్కాలని చూస్తోంది' అని ఆయన అన్నారు. నిష్పాక్షిక డిలిమిటేషన్‌పై సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి) సమావేశాన్ని మార్చి 22న నిర్వహించాం.దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ నాయకులు సమావేశానికి హాజరయ్యారు' అని ఆయన తెలిపారు. జనాభా వృద్ధిని సమర్థంగా నియంత్రించిన ఇతర రాష్ట్రాలతో పాటు తమిళనాడును రానున్న డిలిమిటేషన్ ప్రక్రియలో శిక్షించడం జరగదని ప్రధాని మోడీ విస్పష్ట హామీ ఇవ్వాలని స్టాలిన్ సభలో ఉద్ఘాటించారు. డిలిమి టేషన్ ప్రక్రియను వ్యతిరేకించిన ఏకైక రాష్ట్రం తమిళనాడు అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని తగ్గించేం దుకు కేంద్రం కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. '(ప్రస్తుత రూపంలో డిలిమిటేషన్)ను సాగించినట్లయితే, రాష్ట్రానికి పార్లమెంట్‌లో భారీ నష్టం వాటిల్లుతుంది' అని స్టాలిన్ హెచ్చరి ంచారు. స్టాలిన్ అంతకుముందు రూ. 143.69 కోట్ల పెట్టుబడితో జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో నిర్మించిన కొత్త 700 పడకల ఆరోగ్య సేవ కేంద్రాన్ని ప్రారంభించి, తనిఖీ చేశారు.

## కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నదని పేర్కొన్నారు.నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని కెటిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు.400 ఎకరాల పర్యావరణం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 734 జాతుల మొక్కలు, 220 పక్షులు, 15 సరీసృపాలు, 10 క్షీరదాల ఆవాసం నాశనం కాకుండా ఆపుదాం అని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.**పోరాటం ఇంకా మిగిలే ఉంది.. అందరూ కలిసి రావాలి...** రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్న మాటలను కెటిఆర్ తన లేఖలో ఎండగట్టారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రాపగండ చేస్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా నిలిచిందని అన్నారు. విద్యార్థుల పోరాటం ఫలించి సుప్రీంకోర్టు ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను అడ్డుకున్నదని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని తెలిపారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలి ఉందని అన్నారు. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.**విద్యార్థులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది...** ఇప్పటికే తమ పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించామని కెటిఆర్ తెలిపారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకొని, పర్యావరణం కోసం 400 ఎకరాలను వేలం వేసే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకుంటున్నట్లు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కెటిఆర్ పిలుపునిచ్చారు.

## జల వివాదాలపై గట్టి వాదనలు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సాగు తుందని తెలిపారు.**ఈనెల 15,16న వాదనలు...** ఇప్పటి వరకు కృష్ణా ట్రిబ్యునల్ -2 ఎదుట జరిగిన వాదనలను వారు సమీక్షించారు. తిరిగి ఈనెల ఏప్రిల్ 15,16 తేదీలలో ట్రిబ్యునల్ ముందు జరిగే వాదనల సందర్భంగా తెలంగాణ ప్రభు త్వం తరపున ప్రస్తావించాల్సిన అంశాలను సమ గ్రంగా చర్చించి ముందస్తు వ్యూహాన్ని ఈ సమా వేశంలో రూపొందించుకున్నారు. **నీటివాటాలపై గట్టిపట్టు...** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తదుపరి కృష్ణా నదీ జలాల విషయంలో ఏపి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, న్యాయబద్ధంగా తెలంగాణకు రావాల్సిన నీటి కేటాయింపులు వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధికారులు, న్యాయవాదులకు వివరించారు. రాష్ట్రానికి చట్టబద్దంగా రావాల్సిన కృష్ణా నదీ నీటి కేటాయింపులపై బలమైన వాదనలు వినిపించేందుకు మంత్రి వారికి మార్గనిర్దేశం చేశారు.**రైతుకు నీటి కొరత రానీయం...** దశాబ్దాలుగా సాగునీటి మీద ఆధారపడి సేద్యం చేస్తున్న రైతాంగం నీటి కొరతతో ఆందోళనకు గురవుతున్నారని, ఏపి సర్కారు చేస్తున్న అన్యాయలను ఎదురించి న్యాయమైన హక్కులను కాపాడుకునేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు.**సమన్వయంతో సాగాలి...** కృష్ణా ట్రిబ్యునల్ -2 ముందు వాదనల సమయంలో కావాల్సిన సమగ్ర సమాచారాన్ని అందించడంతో పాటు ఢిల్లీలో ఉన్న లీగల్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయ్యాలని మంత్రి ఉత్తమ్ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ న్యాయ స్థానాలలో పెండింగ్ లో ఉన్న కేసులు, అప్పీల్స్ వాటి ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

## వండర్ పంబన్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

- వండర్ పంబన్ రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంలో తెలుగోడి కీలకపాత్ర

**చెన్నై:**భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన పంబన్ వంతెన ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారంనాడు ప్రారంభించారు. అనంతరం జాతికి అంకితం చేశారు. కొత్త రైలుబ్రిడ్జిని, కొత్త లిఫ్ట్‌ను, రామేశ్వరం- తాంబరం రైలును వర్చు వల్‌గా ప్రారంభించారు. భారతదేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ రైల్వే సముద్ర వంతెన ఇది. రామసేతువు తో చారిత్రక సంబంధం ఉ న్న ఈ ప్రాంతానికి ఆధునిక సాంకేతికతతో నిర్మించిన కొత్త వంతెన ప్రాధాన్యతను సంతరించుకుంది.పాంబన్ పాత వంతెన దెబ్బతినడంతో దాని పక్కనే కొత్త వంతెన నిర్మాణానికి 2019 మార్చి 1న ప్రధాని మోదీ శంకు స్థాపన చేశారు. వంతెన నిర్మాణానికి కోసం మొదట రూ. 250 కోట్లు కేటాయిం చింది. కానీ వంతెన పూర్తయ్యేనాటికి వ్యయం రూ. 535 కోట్లకు పెరిగింది. ఓడల రాకపోకల కోసం పాత వంతెన రెండుగా విడిపోయేది. అయితే కొత్తగా నిర్మించిన రైల్వే వంతెన మార్గం అలా విడిపోకుండా మధ్యలో భాగం లిఫ్టుల ద్వారా నిలువుగా పైకి లేచేలా వర్టికల్ లిఫ్ట్ రూపొందిం చారు.మోటార్ల సాయ ంతో రిమో ట్ కంట్రోల్ ద్వారా లిఫ్ట్‌ను ఎత్తుతారు. 660 టన్నుల బరువైన 72.5 మీటర్ల వంతెన భాగాన్ని ఇప్పుడు కేవలం 5.20నిమిషాల్లో పూర్తిస్థాయిలో పైకి లేప వచ్చు. ఈ వంతెన కింద నుంచి 22 మీటర్లు ఎత్త యిన ఓడలు కూడా వెళ్ల గలవు. ఇందులో వర్టికల్ బ్రిడ్జి సాంకేతికతను స్పె యిన్ నుంచి తీసుకురాగా, మిగిలినవి దేశీయంగా సిద్ధం చేశారు. విజయ నగరం జిల్లాకు చెందిన రైల్వే సీనియర్ ఇంజనీర్ నడుపూరు చక్రధర్ ఈ వంతెన నిర్మాణంలో క్రియా శీలక పాత్ర పోషించారు.




## ట్రంప్ 10 శాతం కొత్త టారిఫ్ వసూలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

కాలమానం) గంటలకు యుఎస్ రేవులు, విమానాశ్రయాలు, కస్టమ్స్ గిడ్డంగులలో అమలులోకి వచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం పరస్పరం అంగీకరించిన టారిఫ్ రేట్ల వ్యవస్థను ట్రంప్ పూర్తిగా తిరస్కరించినట్లు అయింది.'మా జీవిత కాలంలో ఇదే ఏకైక అతిపెద్ద వర్తక కార్యాచరణ' అని హొగన్ లోవెల్స్‌లో వర్తక న్యాయవాది, ట్రంప్ మొదటి విడతలో వైట్ హౌస్ మాజీ వాణిజ్య సలహాదారు కెల్లీ ఆన్ షా తెలిపారు. దేశాలు తక్కువ రేట్ల గురించి సంప్రదింపులన కోరుతున్నందున టారిఫ్‌లు క్రమంగా ఒక రూపు సంతరించుకుంటాయని తాను ఊహిస్తున్నట్లు షా గురువారం ఒక బ్రూకింగ్స్ సంస్థ కార్యక్రమంలో చెప్పారు. 'భూమిపై ప్రతి దేశంతో మేము వాణిజ్యం సాగించే తీరులో ఇది ప్రధాన మార్పు' అని ఆమె అన్నారు. కాగా, ట్రంప్ బుధవారం చేసిన టారిఫ్‌ల ప్రకటన ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుదిపివేసింది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఎస్ అండ్ పి సూచి సంస్థలకు 5 ట్రిలియన్ డాలర్ల మేరకు విలువను తుడిచిపెట్టింది. అది రెండు రోజుల్లో రికార్డు స్థాయిలో పతనం. మాంద్యం భయాలు రేగుతుండగా, చమురు, సరకుల ధరల పతనమ య్యాయి, మదుపరులు సురక్షితమైన ప్రభుత్వ బాండ్ల వైపు మరలారు.నిరుడు యుఎస్‌తో సరకుల వాణిజ్య లోటులు ఉన్నప్పటికీ ఆస్ట్రేలియా, బ్రిటన్, బ్రెజిల్, కొలంబియా, అర్జెంటీనా, సౌదీ అరేబియా ముందుగా పది శాతం టారిఫ్ దెబ్బ తిన్న దేశాలు. అనేక దేశాల విధానాలు న్యాయమైనవి అయినట్ల యితే యుఎస్‌తో భారీ లోటు ఎదుర్కొని ఉండేవని వైట్ హౌస్ అధికారులు చెప్పారు. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత 12.01 గంటలకు (ఇటి) యుఎస్‌కులోడ్ చేసిన లేదా రవాణాలో ఉన్న సరకుల కోసం 51 రోజుల గ్రేస్ వ్యవధిని యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ విభాగం బులెటిన్ సూచించింది. ఆ సరకులు పది శాతం సుంకాన్ని తప్పించుకోవడానికి మే 27 నాటికి యుఎస్ చేరుకో వలసి ఉంటుంది. 11 శాతం నుంచి 50 శాతానికి ట్రంప్ అధిక 'ప్రతీకార' టారిఫ్ రేట్లు బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత 12.01 గంటలకు (ఇటి) అమలులోకి రావలసి ఉంది. యూరోపియన్ యూనియన్ దిగుమతులు 20 శాతం టారిఫ్‌ను, చైనీస్ సరకులు 34 శాతం టారిఫ్‌ను ఎదుర్కొం టాయి. చైనాపై ట్రంప్ విధించిన మొత్తం కొత్త సుంకాలు 54 శాతానికి చేరుకుంటాయి. ట్రంప్ టారి ఫ్‌లను తిరస్కరిస్తూ మార్కెట్ స్పందించిందని చైనా శనివారం వెల్లడించింది. కొన్ని రేర్ ఎర్త్ ఖనిజా లపైఎగుమతి ఆంక్షలను, యుఎస్ సరకులపై 34 శాతం అదనపు సుంకాలను చైనా ప్రకటించింది.

## భార్యతో అసహజ శృంగారం నేరం కాదు: హైకోర్టు



**రాయ్‌పూర్:** భార్య అనుమతి లేకుండా ఆమెతో భర్త అసహజ శృంగారం చేయడం నేరం కిందికి రాదు అని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు వివరించింది. భార్యతో అసహజ శృంగారం చేయడం, ఆ తరువాత ఆమె చనిపోవడంతో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భార్య ఇచ్చిన మరణ వాంగ్మూలం ఆధారంగా జగదల్‌పూర్‌లోని అదనపు సెషన్స్ న్యాయమూర్తి భర్తకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. భర్త ఈ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాడు. జస్టిస్ నరేంద్రకుమార్ వ్యాస్ ధర్మాసనం విచారించి తీర్పును వెల్లడించింది. 2013లో ఐపిసి సెక్షన్ 375 సవరణ ప్రకారం నిందితుడి చేసిన పనిని నేరంగా పరిగణించలేమని తీర్పులో పేర్కొంది. భార్య వయసు 15 దాటిని తరువాత భర్త చేసే ఎలాంటి లైంగిక చర్య అత్యాచారం కిందికి రాదని కోర్టు తెలిపింది. సమ్మతి అనే పదానికి ప్రాదాన్యం లేదని, వెంటనే భర్తను జైలు నుంచి విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

## మెట్రోలో బెట్టింగ్ యాడ్స్‌పై హైకోర్టులో పిల్




**హైదరాబాద్ :** మెట్రో రైల్‌లో బెట్టింగ్ యాడ్స ఇవ్వడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. బెట్టింగ్ యాప్‌లతో హైదరాబాద్ మెట్రో రైల్ కుదుర్చుకున్న ఒప్పందాలపై దర్యాప్తు చేయించాలని కోరుతూ న్యాయవాది ఎన్.నాగూర్‌బాబుహైకోర్టులో పిల్ దాఖలు చేశారు. మెట్రో రైలులో, ఫ్లాట్‌ఫారాలు, స్టేషన్ ఆవరణలలో బెట్టింగ్ యాప్‌లపై ప్రకటనలను తక్షణం నిలిపివేసేలా ఆదేశించాలని కోరారు. మెట్రో రైల్వేకు, బెట్టింగ్ యాప్ సంస్థలకు మధ్య కుదిరిన లావాదేవీలపై దర్యాప్తు చేపట్టేలా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఆదేశాలు జారీ చేయాలన్నారు. బెట్టింగ్ యాప్‌లపై ఇడి ఇప్పటికే కేసు నమోదు చేసి రూ.399 కోట్లు జప్తు చేసిన నేపథ్యంలో ఈ ఒప్పందాలపై విచారణ జరపాలన్నారు. ప్రకటనల విధానంపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని

# కుటుంబ పెద్దలని కోల్పోయి, కుమారుల పోషణ చదువుల కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబానికి 17,000/- రూపాయల ఆర్థిక సహాయం




ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ



**భూపాల పల్లి ఏప్రిల్ 06** భూపాలపల్లి జిల్లా శాయంపేట మండలం, జోగంపల్లి గ్రామం లో, ఇటీవలే కుటుంబ పెద్దల అకాల మరణం తో ముదిరాజ్ సోదరి కౌటం కళావతి కుటుంబ పోషణ పిల్లల చదువుల కై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలుసుకొని, మోపా రాష్ట్ర కమిటీ ఈ గ్రామానికి వచ్చి, కుటుంబ పరిస్థితుల్ని చూసి, వాళ్ళకి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి పిల్లల చదువుల విషయం లో మోపా తరుపున పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని మోపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు %ణతీ%. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ చెప్పారు ముదిరాజులకి ఏ కష్టం వచ్చిన సొంత కుటుంబం లాగ ఆర్థిక పరమైన విషయం లో కూడా మేము అండగా నిలబడుతామని మోపా రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ చెప్పారు ముదిరాజ్ లు అన్ని రంగాల్లో ముందుకు పోవాలంటే విద్య ఒక్కటే మార్గం అని కాబట్టి ఎంత కష్టం వచ్చినా విద్య ని వదిలేయద్దని ముదిరాజ్ లు చదువుకుంటేనే పేదరికం నుండి బయట పడతారని మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షులు మల్లిక్ ఎం వి కె ముదిరాజ్ మెపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తగట్టు కృష్ణ స్వామి ముదిరాజ్, కార్యదర్శి పోలు పరమేశ్వర్ ముదిరాజ్ మోపా భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, మోపా ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్,లి మోపా శాయంపేట మండల అధ్యక్షుడు మారబోయిన భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి చెక్క దామోదర్, మాజీ సర్పంచ్ కౌటం లక్ష్మీనారాయణ, కౌటం బాబు, కౌటం రాజేందర్, కౌటం ప్రభాకర్,కౌటం చంద్రబాబు, డాక్టర్ ఆర్.ఎం.పి చెక్క బిక్షపతి,ఎదుల, విజయ్, పల్లబోయిన రాజేందర్, సురేష్ , భాస్కర్, ఏదుల ఆగయ్య, కొమురయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫరీద్ నగర్ రెసిడెన్షియల్ లేఔట్ ప్రారంభం



**ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు పట్టణంలో మరో లేఔట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.. నియోజక వర్గం లో విద్య పరంగా, వైద్య పరంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వింజమూరు పట్టణంలో నేషనల్ హైవే 67 అనుకొని అత్యంత మెరుగైన సౌకర్యా లతో ఈ లేఔట్ అందులో అందుబాటులోకి తెస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సలీం ఒక ప్రకటనలో తెలిపారు..

# ముస్లిం సమాజానికి అండగా ఉన్నది నాడు వైయస్సార్ నేడు వైయస్ జగన్.. మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**ఉదయగిరి. :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సమాజానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన టిడిపి, జనసేన ముస్లిం సమాజానికి ద్రోహం చేశాయని మండిపడ్డారు.. నిన్న వక్ఫ్ సవరణ బిల్లుపై ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే వ్యతిరేకిచ్చిందని అది ముస్లిం సమాజానికి తెలుసని అన్నారు.. వక్ఫ్ బిల్లుకు 3 సవరణలు సూచించి విజయం సాధించాము అని వారి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని ఒక పక్క ముస్లిం సమాజం మా హక్కును కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని దానికి మద్దతు ఇవ్వవద్దు అని గగ్గోలు పెడుతుంటే బిల్లుకు మద్దతు ఇచ్చిన టిడిపి జనసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒకటే మాట



ఒకటే ఆజెండాగా తీసుకున్న నిర్ణయాన్ని తూచా తప్పకుండా ఇరు సభల్లో ఎంపీలు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారని టిడిపి తన తోక మీడియాలో మాత్రం వైసిపి రాజ్యసభలో ఒకలా లోక్ సభలో మరోలా ఓటువేసిందని ఉదయం ప్రచారం చేసి సాయంత్రానికి మరలా మోడీని ధిక్కరించి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటు వేసిందని ప్రచారం చేయడం ఒక్క కూటమి మీడియాకి మాత్రమే సాధ్యమని ఎద్దేవా చేశారు.. గతంలో జగన్ బీజేపీ అండతో ముస్లిం సమాజం పై దాడులకు పూరి గొల్పుతున్నాడు అని ప్రచారం చేసిన పవన్ నేడు ముస్లింల మనుగడే ప్రమాదంలో పడేలా చేశారని ముస్లిం సమాజానికి వైఎస్ఆర్ 4% రిజర్వేషన్ ఇచ్చి ఆదుకున్నారు అని ఆయన బిడ్డగా జగన్మోహన్ రెడ్డి నాటికి నేటికి ఎప్పటికీ అండగా ఉంటారని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే టిడిపి, జనసేన లో ఉండే ముస్లిం నాయకులు రాజీనామా చేయాలని లేదంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు...

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం




**దేవరపల్లి** భారతీ య జనతా పార్టీ 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని దేవరపల్లి బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదా వరి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు దున్న సుమన్ బాబు మాట్లాడుతూ..దేశంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్లో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాల ఆధ్వర్యంలో భారతదేశ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పథకం అభివృద్ధి పదంలో్ుకు వెళుతున్నాయని ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన పార్టీ ఈరోజు భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక నిర్ణయాత్మకమైన పాత్రను పోషిస్తుందని అన్నారు బిజెపి సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకటపతి రాజు మాట్లాడుతూ భారతదేశమును ప్రగతి పథంలో నడిపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు సోనాయిల వెంకటేష్ ,జిల్లా నాయకులు తీగల జితేందర్, ,ముప్పిడి భాస్కర్ కుమార్, నడింపల్లి పుల్లంరాజ,సీనియర్ నాయకులు మండ జనార్ధన్,లంక సతీష్ ,పుట్ట హరిప్రసాద్, నిమ్మగడ్డ శ్రీనివాస్, దోసనపూడి ప్రసాద్, గోపానపాటిదుర్గాప్రసాద్తదితరులుపాల్గొన్నారు

# నిబద్ధతతో సమాజ క్షేమమే పరమావధిగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్థానం

**నాదెండ్ల మనోహర్ అకుంఠిత దీక్ష, నిబద్ధత జనసైనికులకు స్ఫూర్తి ఘనంగా మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**బుక్కపురం** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, భావి తరాల భవిష్యత్తు బంగారు మయం చేయటానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్తో కలిసి అడుగులు వేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పోరాట పటిమ జనసైనికులందరికీ ఆదర్శమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను ఆదివారం బాలాజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుక్కపురం గ్రామం లో రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిబద్ధతతో



సమాజ క్షేమమే పరమావధిగా నాదెండ్ల మనోహర్ ప్రస్థానం ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి అధినేత పవన్కళ్యాణ్పాటు నాదెండ్ల మనోహర్ ప్రతిపక్షంలో ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో... రాజకీయ కార్యక్రమాల నిర్వహణలో మనోహర్ చూపించిన అకుంఠిత దీక్ష, నిబద్ధత జనసైనికులకు స్ఫూర్తి అని తెలిపారు. క్షేత్ర స్థాయి శ్రేణుల నుంచి, పార్టీ నాయకుల వరకూ అందరినీ అనుసంధానించడంలోను... పార్టీ ఆలోచనలను, విధానాలను ముందుకు తీసుకువెళ్లడంలోను ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని వెల్లడించారు. గతంలో కౌలు రైతు భరోసా యాత్ర, క్రియాశీలక కార్యకర్తలకు బీమా కల్పించడం లాంటి పార్టీ కార్యక్రమాలలో ఆయన కీలక భూమిక పోషించారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర శ్రేయస్సు, అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారని పేర్కొన్నారు. పేదవాడి బియ్యం పక్కదారి పట్టకుండా నేరగా మంత్రిగా ఉండి నిరంతర దాడులు నిర్వ హించారని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతులకు సొమ్ము చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు. కూ టమి ప్రభుత్వ హామీల్లో ఒకటైన దీపం పథకం సామాన్యులకు చేరవయ్యేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. నిబద్ధతతో స మాజ క్షేమమే పంమావధిగా పనిచేస్తున్న నాదెండ్ల మనోహర్ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతోఉండాలనిబాలాజిఆకాంక్షించారు.

# ఘనంగా సైనిక్ స్కూల్ వార్షికోత్సవం




**పశ్చిమగోదావరి జిల్లా** బ్యూరోబీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపూర్ లోని టిబిఆర్ సైనిక్ స్కూల్ 19 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి టి బిఆర్ గ్రూప్ చైర్మన్ టి భోగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్ది దేశానికి ఉపయోగపడేలా శిక్షనిస్తున్న స్కూల్ యాజ మాన్యాన్ని అభినందించారు. జనసేన నాయకు లు యువనేత బొలిశెట్టి రాజేష్, తోట రాజా, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బి వి ఆర్ కళా కేంద్రం వ్యవస్థకు అధ్యక్షులు రామారావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈత కోట తాతా



జీ, స్కూల్ కరెస్పాండెంట్ పద్మావతి, సీఈఓ రవికిరణ్, ప్రధానోపా ధ్యాయులు కళ్యాణి, అడ్మిషన్ ఆఫీసర్ నాగరాజు పాలొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి భావనను పెంపొందించే విధంగా పాడినపాటలువిద్యార్థులుపెట్టుకొనిచాటిచెప్పాం

# శ్రీరామనవమి హిందూ సంప్రదాయంలో అత్యంత ముఖ్యమైన పండుగ..


**శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు..**

**భీమవరం :** శ్రీరామనవమి హిందూ సంప్ర దాయంలో అత్యంత ముఖ్య మైన పండుగలలో ఒకటి అని, ప్రతి ఒక్కరూ భగవంతున్ని ఆరాధించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్,ఎమ్మె ల్యేపులపర్తిరామాంజనేయులు (అంజిబాబు)అన్నారు .భీమవ రంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. మారుతీ టాకీస్ సెంటర్ లోని శ్రీదాసాంజనేయ స్వామివారిని దర్శించుకు న్నారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనంఅందించారు.విస్సాకోడేరు వంతెన దగ్గర నీరుల్లి కూరగాయ హెూల్ సెల్ మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్యే అంజి బాబు పాల్గొన్నారు. కాగిత మహంకాళి, కాగిత ఏడుకొండలు, కొల్లేపర శ్రీనివాస్, గన్నా బత్తుల సత్తిబాబు, కూనిశెట్టి శ్రీను, నరసింహారావు తదిత రులు పాల్గొన్నారు. శ్రీమావుళ్ళ మ్మ శ్రీరామబాలభక్త మణికంఠ యువజన సంఘం ఆధ్వర్యం లో 14వ వార్డులో సర్వమత సమ్మేళన మందిరం వద్ద సీతా రామస్వామి కల్యాణ మహెూ త్సవాన్ని నిర్వహించారు.ఎ మ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి పాల్గొని స్వామి వారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. మద్దుల రాము, మద్దుల మావుళ్ళయ్య తదితరులు పాల్గొన్నారు. 24వ వార్డులోని పుంతలో ముసలమ్మ అమ్మ వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన



శ్రీరామ నవమి వేడుక ల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబును సభ్యులు సత్కరించారు.యర్రా నాని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.భీమవరం నాచువారి సెంటర్ లోని పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా గోవింద బాబు దంపతులు, ఉప్పల పాటి ప్రభాకర్, సుంకర దాసు, యిర్రింకి శివ, దుళ్ల హరి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. భీమేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో తోట శ్రీనివాస్ పర్యవేక్షణలో కృష్ణకాంత్, మృధుల దంపతు లచే కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని కల్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. సోమేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు మరియునల్లం చిట్టిబాబు పాల్గొన్నారు.రాయలంలోని కోదండ రామాలయంలో పళ్ళ ఏసుబాబు, హేమలత దంపతులచే స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని కల్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు పానకం అందించారు. రెస్ట్ హౌస్ రోడ్డులోని శ్రీకోదండ రామాలయంలో విజ్జురోతి వెంకటరమణ దంపతులు, సతివాడ నవీన్ దంపతులచే స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని కల్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. సుంకర పద్దయ్య వీధిలోని సింహాద్రి అప్పన్న దేవాలయంలో వద్ద ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, వానపల్లి సూరిబాబు, సుంకర రవి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా..







**కోటనందూరు.** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం వీరవరపు పేటలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా , దళిత బాంధవుడు, భారత మాజీ ఉప ప్రధాని, కార్మిక శాఖ మంత్రి బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకను వీరవరపుపేటలో శ్రీకాంత్ స్పీచ్ తెరపి ఇయర్ రింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి బోడపాటి కాం తం తమ సంఘ సభ్యులచే ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అతనికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి దళిత జాతి అభ్యున్నతికి, మరువజా లదన్నారు . తన రాజకీయ చరిత్రలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మహిళలు సమస్త సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇజ్రాయెల్ తెగింపు.. ఇద్దరు యూకే ఎంపీల నిర్బంధం




**బ్రిటన్ :**ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన ఇద్దరు బ్రిటన్ పార్లమెంటు సభ్యులను (ఎంపీలు) ఇజ్రాయెల్ అధికారులు అడ్డుకుని నిర్బంధించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనను బ్రిటన్ తీవ్రంగా పరిగణిస్తోంది. యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ ఈ చర్యను ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఖండించారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి.లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు మహిళా ఎంపీలు శనివారం లండన్‌లోని లుటాన్ విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. యువాన్ యాంగ్ ఎర్లీ, వుడ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, అబ్తిసామ్ మొహమ్మద్ షెఫీల్డ్ సెంట్రల్‌కు ఎంపీగా ఉన్నారు. టెల్‌అవీవ్‌లోని విమానాశ్రయంలో దిగిన వెంటనే ఇజ్రాయెల్ భద్రతా సిబ్బంది వారిని అడ్డుకుని నిర్బంధించినట్లు తెలుస్తోంది. అయితే కొంత సమయం తర్వాత వారిని విడుదల చేశారు.ఈ ఘటనపై ఇజ్రాయెల్ స్పందించింది. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు త మపై వ్యతిరేకతను పెంచేందుకు ఆ ఎంపీలు వచ్చారని ఆరో పించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.ఇజ్రాయెల్ చర్యపై యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా స్పందించారు. "ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను" అని లామీ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇజ్రాయెల్ – హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ, గాజాలో శాంతి నెలకొల్పడం వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించిందని లామీ స్పష్టం చేశారు. ఇలాంటి సమయంలో యూకే ఎంపీలను నిర్బంధించడం ఇరు దేశాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇద్దరు యూకే ఎంపీలను నిర్బంధించిన ఘటనను బ్రిటన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఇజ్రా యెల్‌తో ఉన్నత స్థాయిలో చర్చలు జరిపే అవకాశం ఉంది. ఒక వైపు గాజాలో శాంతి కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఇలా ంటి సంఘటనలు చోటు చేసుకోవడం పరిస్థితిని మరింత సం క్లిష్టం చేసే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఉంది.

# ఉద్యోగులకు గొలుసులు కట్టి కుక్కల్లా నడిపించిన ప్రైవేటు కంపెనీ

**కేరళ :**ఈ ఉదంతం గురించి తెలిస్తే.. మనం రాతి యుగంలో ఉన్నామా? అన్న భావన కలిగేలా చేస్తుంది. కేరళలో చోటు చేసుకున్న ఈ అమానవీయ ఘటన షాకింగ్ గా మారింది. ఎంత ప్రైవేటు సంస్థ అయితే మాత్రం సరిగా పని చేయని ఉద్యోగులను ఇంత దారుణ శిక్ష విధిస్తారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. పని తీరు సరిగా లేదన్న ఆరోపణలతో కుక్కల మాదిరి ఉద్యోగులకు గొలుసులు కట్టి.. కుక్కల మాదిరి నడిపించటమే కాదు. చిల్లర నాణెలు విసిరి.. వాటిని నోటితో తీయించిన దుర్మార్గం వెలుగు చూసింది.

దీనికి సంబంధించిన వీడియోలు టీవీ చానళ్లలో టెలికాస్టు కావటంతో ఈ అంశం పెను సంచలనంగా మారింది. ఈ వీడియోలపై కేరళ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. వెంటనే స్పందించిన కార్మిక శాఖ ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. సదరు కంపెనీ మీద తక్షణమే విచారణ జరిపి.. నివేదిక ఇవ్వాలని చెప్పారు. దీంతో.. పోలీసులు ఈ కంపెనీమీద విచారణ షురూ చేశారు.



ఉద్యోగుల్ని తీవ్ర వేధింపులకు గురి చేసిన ఈ కంపెనీకి చెందిన ఉద్యోగి ఒకరు మీడియా ఎదుట వచ్చారు. సదరు ఉద్యోగి సైతం దారుణ శిక్షకు గురైన వీడియోలో ఉన్న వారే కావటం గమనార్హం. తమ కంపెనీలో వేధింపులు లేవని.. టీవీలో టెలికాస్ట్ అయిన వీడియో కొన్ని నెలల క్రితం నాటిదని పేర్కొన్నారు. అప్పట్లో మేనేజర్ గా ఉన్న వ్యక్తి తమ చేత బలవంతంగా అలా చేసి షూట్ చేశారన్నారు.

ఈ విషయం యాజమాన్యం వరకు వెళ్లటంతో అతడ్ని తొలగించారని.. ఆ కోపంతో ఇప్పుడు అతడు ఈ వీడియోల్ని బయటపెట్టి.. కంపెనీని ఇబ్బందికి గురి చేస్తున్నట్లు తెలిపాడు. కార్మిక శాఖ అధికారుల ముందు కూడా సదరు ఉద్యోగి ఇదే వాంగ్మూలాన్ని ఇవ్వటం గమనార్హం.మరోవైపు.. ఈ సంస్థకు చెందిన మరికొందరు ఉద్యోగులు మాత్రం.. మార్కెటింగ్ ఉద్యోగులు తమ పని తీరు సరిగా చూపని కారణంగా ఈ తరహా శిక్షలు విధించిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. టార్గెట్లు సాధించక ఫెయిల్ అయిన వారికి ఇలాంటి శిక్షలు విధించినట్లుగా పేర్కొన్నారు. అయితే.. సంస్థ యాజమాన్యం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండిస్తోంది. ఈ ఉదంతంపై హైకోర్టు న్యాయవాది ఒకరు రాష్ట్ర మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేయగా.. ఈ అంశంపై కేసు నమోదు చేసింది. మొత్తంగా ఈ వ్యవహారం కేరళలో ఇప్పుడు సంచలనంగా మారింది.

# కాంగ్రెస్ మంత్రి శ్రీధర్ బాబుతో బీజేపీ ఎంపీ ఈటల భేటి



**హైదరాబాద్ :**రెండు విరుద్ధ పార్టీలు.. రాజకీయంగా ప్రత్యర్థులు.. కానీ అధికారంలో ఉన్నవారు.. ఒకే జిల్లాకు చెందిన వారు.. ఈ ఉద్దండ నేతల భేటి సహజంగానే అనేక రకాల ఊహాగానాలకు దారితీస్తుంది. అయితే అభివృద్ధి గురించే ఈ కలయిక జరిగిందని పైకి చెబుతున్నా నేతలు మాత్రం వీరి భేటి వెనుక అంతకుమించి ఆలోచిస్తున్నారు. శ్రీధర్ బాబుతో ఈటల రాజేందర్ భేటి రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపింది.తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఈటల రాజేందర్ భేటి కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు దృష్టికి నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా సమస్య, రోడ్ల దుస్థితి, చెరువులు మురికికూపాలుగా మారడం వంటి అంశాలను ఈటల రాజేందర్ తీసుకువెళ్లారు. అంతేకాకుండా 'హైడ్రా' పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్ మెయిలర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రిని ఆయన అభ్యర్థించారు. చిన్న దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఈటల రాజేందర్ మంత్రికి వివరించారు. హైదరాబాద్ నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఏర్పాటు చేయాలని, బాలాజీనగర్‌కు మాత్రమే చెత్తను తరలిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని కూడా ఈటల రాజేందర్ మంత్రిని కోరారు. ఈ సమస్యలన్నింటిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం(జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో జరిగిన 'ఇండియా – లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్' రెండో ఎడిషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి శ్రీధర్ బాబు ప్రముఖంగా ప్రస్తావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధించడం ఒక రకంగా భారతదేశానికి మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెలంగాణకు మరింత పెట్టుబడిని ఆకర్షించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# పాట పిచ్చి పీక్స్‌లో ఉందిగా.. టీవీ వాళ్లకు చుక్కలు చూపించిన మహిళ

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్‌లో గల ఓ టెలివిజన్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మ్యూజిక్ ఛానెల్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఛానెల్ ప్రసారం చేస్తున్న మ్యూజిక్ లైవ్ కార్యక్రమానికి శనివారం ఓ యువతి ఫోన్ చేసింది. ప్రతిరోజు ఈ కార్యక్రమానికి ఫోన్ చేస్తూ ఒక ప్రత్యేకమైన పాటను ప్లే చేయమని కోరుతున్న ఆ యువతి, ఈసారి మరింత తీవ్రంగా స్పందించింది. తాను అడిగిన పాటను ప్రసారం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో టీవీ ఛానెల్ నిర్వాహకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

వివరాల ప్రకారం, ఆ యువతి గత కొంతకాలంగా మ్యూజిక్



లైవ్ షోకు క్రమం తప్పకుండా ఫోన్ చేస్తూ ఒకే పాటను ప్లే చేయమని అభ్యర్థిస్తోంది. అయితే, శనివారం ఆమె చేసిన ఫోన్ కాల్‌లో తీవ్రమైన స్వరంతో మాట్లాడింది. "నేను రోజూ ఒక పాట అడుగుతున్నాను. మీరు ఆ పాటను వేయకపోతే నేను తప్పకుండా ఆత్మహత్య చేసుకుంటాను" అంటూ బెదిరించింది. లైవ్ కార్యక్రమం జరుగుతుండగా ఇలాంటి బెదిరింపు రావడంతో ఒక్కసారిగా అక్కడున్న సిబ్బంది షాక్‌కు గురయ్యారు.ఇలాంటి పరిస్థితిని గతంలో ఎప్పుడూ ఎదుర్కొనని టీవీ ఛానెల్ నిర్వాహకులు

వెంటనే అప్రమత్తమయ్యారు. భద్రతా దృష్ట్యా, ఆ యువతి మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, వారు తక్షణమే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

## యూఎస్ స్టూడెంట్ వీసా అప్లికేషన్ల తిరస్కరణ... తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువట




**అమెరికా :**ఆసక్తికర నివేదిక ఒకటి బయటకు వచ్చింది. ఉన్నత విద్య కోసం అమెరికా కలలు కనే భారతీయ విద్యార్థులు ఎక్కువనే విషయం తెలిసిందే. ప్రతి ఏటా లక్షలాది మంది అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళుతుంటారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువ. అయితే.. తాజాగా బయటకు వచ్చిన నివేదిక చెబుతున్న కొత్త అంశం ఏమంటే.. గడిచిన కొంతకాలంగా విద్యార్థి వీసా (ఎఫ్ 1)లకు అమెరికా ప్రభుత్వం కత్తెర వేస్తోంది.కొత్తగా వచ్చే దరఖాస్తుల్ని రిజెక్టు చేస్తోంది. ఇలా తిరస్కరించే అప్లికేషన్లలో ఎక్కువ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన దరఖాస్తులుగా చెబుతున్నారు. గడిచిన రెండు దశాబ్దాల్లో ఈ స్థాయిలో వీసాల తిరస్కరణ ఎప్పుడూ చూడలేదని చెబుతున్నారు. అక్కడి విశ్వవిద్యాలయాల్లో ఆడ్మిషన్ లభించినా.. వీసాల్ని రిజెక్టు చేస్తుండటంతో విద్యార్థుల్లో టెన్షన్ పెరిగిపోతోంది.విద్యార్థులకు ఉన్నత విద్య కోసం జారీ చేసే ఎఫ్ 1 వీసా నాన్ ఇమిగ్రెంట్ అన్నది తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో పూర్తిస్థాయిలో విద్యను అభ్యసించేందుకు ఈ వీసాను అనుమతిస్తుంటారు. అమెరికాలో ప్రతి ఏటా రెండు సార్లు ఆడ్మిషన్ల కోసం వీసాలు జారీ చేస్తారు. అందులో ఆగస్టు – డిసెంబరు సెమిస్టర్ సమయంలో మన విద్యార్థులు ఎక్కువగా వెళుతుంటారు.దీనికి కారణం.. వారు చేస్తున్న కోర్సు ఫలితాలు రావటం.. మిగిలిన అంశాల్ని చూసుకోవటానికి ఈ సమయం బాగుంటుంది కాబట్టి.అయితే.. గత ఆర్థిక సంవత్సరంలో 41 శాతం వీసా అప్లికేషన్లను అమెరికా తిరస్కరించింది. దీనికి ఫలానా కారణమన్న విషయాన్ని వెల్లడించకపోవటం తెలిసిందే. అయితే.. ఇటీవల కాలంలో వచ్చిన మార్పు ఏమంటే.. గతంలో దరఖాస్తు చేసే విషయంలో చిన్న చిన్న పొరపాట్లు.. తప్పులను చూసిచూడనట్లుగా వదిలేసే వారని..ఇప్పుడు మాత్రం అందుకుభిన్నంగా చాలా జాగ్రత్తగా అప్లికేషన్లను చెక్ చేస్తున్నట్లుగా చెబుతున్నారు.ఇక.. ఈ వాదనకు బలం చేకూరే అధికారిక గణాంకాల్ని చూస్తే 2023– 24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్1 వీసాల కోసం అమెరికా విదేశాంగ శాఖకు 6.79 లక్షల అప్లికేషన్లు రాగా..

అందులో 2.79 లక్షల అప్లికేషన్లను రిజెక్టు చేశారు. అమెరికా వీసాలు ఎక్కువగా తిరస్కరణకు గురి కావటంతో విదేశాల్లో చదువుకోవాలని భావించే విద్యార్థులు యూకే.. జర్మనీ లాంటి దేశాల వైపు మొగ్గు చూపుతున్నట్లుగా కన్సల్టెన్సీ సంస్థలు చెబుతున్నాయి.

## భద్రాద్రి, వేములవాడలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం, హైదరాబాద్లో కన్నులపండుగగా శోభాయాత్ర



**భద్రాద్రి :**శ్రీరామనవమి వేడుకలను తెలుగు రాష్ట్రాలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో కన్నులపండువగా జానకీ రాముల కళ్యాణం జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఘనంగా భద్రాద్రిలో సీతారాముల కళ్యాణ వేడుకలుభద్రాద్రిలో సీతారాముల కళ్యాణ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీఎస్ శాంతకుమారి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి జానకీరాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తుల సౌకర్యార్థం పలుచోట్ల ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, అన్న ప్రసాదం అందజేశారు.శ్రీ రామనవమి సందర్భంగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి తరువాత వేములవాడలో అత్యంత ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.సీతారామ్‌బాగ్ ఆలయం నుంచి ప్రారంభమైన శోభా యాత్రశ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ సీతారామ్‌బాగ్ ఆలయం నుంచి ఈరోజ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే శ్రీరామనవమి శోభాయాత్ర ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు . భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాగే ఈ శోభాయాత్ర కోఠి హనుమాన్ టేక్డీ వరకు కొనసాగుతుంది.శ్రీరామ నవమి సందర్భంగా మూడు యాత్రలుఆనంద్‌సింగ్ ఆధ్వర్యంలో ధూల్‌పేట మాగ్రా నుంచి ప్రారంభమయ్యే శ్రీరామ నవమి పాల్కి యాత్రను మధ్యాహ్నం 12 గంటలకు బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు . మరో వైపు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఒంటి గంటకు మరో శోభా యాత్ర ప్రారంభం అయ్యింది. ఈయాత్ర ధూల్‌పేట గంగాబౌలి నుంచి కోఠి హనుమాన్ టెక్డీ వరకు సాగుతుంది.మూడు యాత్రలు కలిసి శోభాయాత్రగాఈ మూడు యాత్రలు మంగళ్‌హాట్ ప్రధాన రోడ్డులోని అనిత టవర్ వద్ద కలుస్తాయి. ఈ నేపథ్యంలో శోభాయాత్ర సాగే ప్రాంతాల్లో వాహనాలను ఇతర ప్రాంతాల మీదుగా పోలీసులు దారి మళ్లిస్తున్నారు.శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఏటా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో జరిగే శోభాయాత్ర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా కొనసాగుతుంది.

## కృష్ణా జిల్లాలో తీవ్రవిషాదం.. నదిలో స్నానానికి వెళ్లి ముగ్గురు బాలురు మృతి



**కృష్ణా జిల్లా :**శ్రీరామనవమి పండుగ నాడు ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నదిలో స్నానానికి వెళ్ళిన ముగ్గురు బాలురు తిరిగి రాని లోకాలకు వెళ్లారు. చనిపోయిన ముగ్గురు అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఈ విషాద ఘటనతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమునీరుగా విలపిస్తు న్నారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పండుగ సందర్భంగా ఈరోజు ఉదయం మత్తి వెంకట గోపి కిరణ్(15), ఎం. వీరబాబు(15), ఎం.వర్ధన్(16) కృష్ణా నదిలో స్నానానికి దిగి గల్లంతయ్యారు.స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ యువ కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.అయితే కొంతసేపటికి ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ అనూహ్య ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుర కుటుంబ సభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. పండుగ పూట ఆనందంగా గడపాల్సిన చిన్నారుల ఇలా చనిపోవడం పట్ల దుఖంలో మునిగిపోయారు.

## కడపలో జగన్ కు షాక్... మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా సోదరుడు అరెస్ట్

**కడప :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులను టార్గెట్ చేసి అసభ్య పదజాలంతో దూషించిన వారి పైన, అనేక వివాదాలలో ఉన్న వారి పైన వరుసగా కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే. తాజాగా వైఎస్ జగన్ కు, వైసిపి నేత మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు ఊహించని షాక్ తగిలింది. అయన సోదరుడు అహ్మద్ బాషాను ముంబైలో పోలీసులు అరెస్ట్ చేశారు.అంజద్ బాషా సోదరుడు అహ్మద్ బాషా అరెస్టఅహ్మద్ బాషా పై అవుట్ లుక్ నోటీసులు ఉన్న నేపథ్యంలో ముంబై ఎయిర్పోర్ట్ లో ఇమిగ్రేషన్ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కువైట్ కి వెళుతున్న క్రమంలో అతనిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. వినాయక నగర్ లోని ఒక స్థలం విషయంలో దాడి చేశారని కడప పోలీస్ స్టేషన్లో అతని పైన కేసు నమోదు కావడంతో కడప పోలీసులు అతనిని కడపకు తరలిస్తున్నారు.ఇక ఈ కేసు మాత్రమే కాకుండా కడప టిడిపి ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి లను అహ్మద్ బాషా అసభ్య పదజాలంతో దూషించిన కేసులు ఉన్నాయి. అంతేకాదు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు



శ్రీనివాసులు రెడ్డిపైన పోలీస్ స్టేషన్లోనే దాడికి ప్రయత్నం చేశారని అహ్మద్ బాషాపైన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కడప పోలీసులు అతనిని అరెస్ట్ చేసి కడపకు తీసుకువచ్చి సోమవారం కోర్టులో హాజరు పరిచే అవకాశం కనిపిస్తుంది.అంజాద్ బాషాకు తలనొప్పిగా అనుచరుడి వ్యవహారంఇదిలా ఉంటే ఇటు ఈ వ్యవహారం మాత్రమే కాకుండా, అనుచరుల అరెస్టుతో మరో వివాహం కూడా అంజాద్ బాషాకు తలనొప్పిగా తయారైంది. అంజద్ బాషా అనుచరుడు ఇబ్రహీం మియాను మహిళల దేహశుద్ధి చేసి, కడప వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. కొంతమంది మహిళల వద్ద మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి 50 లక్షలు అప్పు తీసుకుని 13 ఏళ్లు దాటిన తిరిగి చెల్లించకపోవడంతో, అప్పు ఇచ్చిన మహిళలు నిలదీశారు.మహిళలు అంజద్ బాషా ఇంటికి వెళ్లి ధర్నాదీంతో అతను ఆ డబ్బులను ఇబ్రహీం మియా అనే వ్యక్తికి ఇచ్చినట్టుగా చెప్పారు. దీంతో మహిళలు ఇబ్రహీం మియాను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.అయితే ఈ ఇబ్రహీం మియా అంజద్ బాషా అనుచరుడు కావడంతో ఆయన పోలీస్ స్టేషన్ కు వచ్చి తన అనుచరుడిని తీసుకుని వెళ్ళిపోయారు. ఇక ఈ విషయం తెలుసుకున్న మహిళలు అంజద్ బాషా ఇంటికి వెళ్లి ధర్నా చేశారు. పెద్ద ఎత్తున వ్యతిరేక నినాదాలు చేశారు.దీంతో పోలీసులు మహిళలు తనపై దాడి చేశారని ఇబ్రహీం మియా ఇచ్చిన ఫిర్యాదుతో మహిళలపైన కేసు నమోదు చేశారు. ఇక డబ్బులు అడిగితే తమతో అసభ్యకరంగా మాట్లాడాడని ఇబ్రహీం మియా పైన మహిళలు ఫిర్యాదు చేయడంతో అతనిపైన కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష మందికి ముత్యాల తలంబ్రాలు కంకణం ప్యాకింగ్ ప్రారంభించిన టీటీడీ

**తిరుమల :**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 78,496 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 30,046 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.60 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.

29 కంపార్ట్మెంట్లల్లోవైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 29 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– శ్రీరామనవమిని పురస్కరించుకుని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా



ఆరంభం అయ్యాయి. నేటి నుండి 14వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్స వాలను టీటీడీ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్త య్యాయి.ఒకే శిలపై..ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలా నగరంగా పిలుస్తారు. శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు.అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు.ఈ ఉదయం 9:30 నుండి 10:15 నిమిషాల మధ్య వృషభలగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించారు అర్చకులు. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోల్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేశారు.అష్టదిక్పాలకులకు ఆహ్వానం..

రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

## ఆ చారిత్రాత్మక ఆలయ ప్రత్యేకత అదే..

**తిరుమల:**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 78,496 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 30,046 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.60 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 29 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– శ్రీరామనవమిని పురస్కరించుకుని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా ఆరంభం అయ్యాయి. నేటి నుండి 14వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను టీటీడీ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది.



ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతా మూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరంగా పిలుస్తారు. శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు.ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ ఉదయం 9:30 నుండి 10:15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు అర్చకులు. కోదండరాముడి బ్రహ్మోత్సవాలకు సర్వ దేవతలనూ ఆహ్వానిస్తారు. సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు శేష వాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు. 7వ తేదీన ఉదయం వేణుగాణ అలంకారంలో కటాక్షిస్తాడు. రాత్రి– హంస వాహన సేవ ఉంటుంది. 8న ఉదయం వటపత్రశాయి అలంకారం, రాత్రి సింహ వాహనం, 9న ఉదయం నవనీత కృష్ణాలంకారం, రాత్రి హనుమంత వాహనంపై స్వామివారు ఊరేగుతారు.

# ఈ కోడలు మామూలుది కాదు..అత్తను ఈడ్చి కొట్టింది మొగుడిని చితకబాదింది



**మధ్యప్రదేశ్ :**మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఓ దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వృద్ధురాలు ఓల్డ్ ఏజ్ హోమ్‌కి వెళ్లడానికి ఒప్పుకోకపోవడంతో ఆమె కోడలు దారుణంగా కొట్టింది. అంతేకాదు, ఆమెను నేలకేసి కొట్టి, ఈడ్చి, గోడకేసి బాదింది. కొడుకు అడ్డుకోబోతే, తన వాళ్లను పిలిపించి మరీ భర్తను చితకబాదింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో ఈ దారుణమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి. కోడలి కుటుంబ సభ్యులకు, ఆమె భర్త తల్లిదండ్రులకు మధ్య ఇంట్లో గొడవ జరిగింది. కోడలు తన భర్త తల్లిదండ్రుల ఇంటికి మనుషుల్ని పిలిపించి, తన భర్తను కూడా కొట్టించింది. బాధితురాలి పేరు సర్లా బత్రా (70). ఆమె తన కొడుకు విశాల్, కోడలు నీలికా, మనవళ్లతో కలిసి ఉంటోంది. కోడలు తమ ఆస్తిని లాక్కోవాలని చూస్తోందని, అందుకే తనను ఓల్డ్ ఏజ్ హోమ్‌కి పంపించాలని ప్రయత్నిస్తోందని సర్లా ఆరోపించింది. ఘటన జరిగిన రోజు, కోడలు చిన్న ఇంటి విషయమై అత్తగారితో గొడవ పెట్టుకుంది. కొడుకు అడ్డుకోడానికి ప్రయత్నించగా నీలికా తన తండ్రిని, తమ్ముడిని పిలిచింది. వాళ్లు ఇంట్లోకి చొరబడి సర్ల బత్రాను తిట్టడమే కాకుండా ఆమె కొడుకును కూడా కొట్టడం మొదలుపెట్టారు.అత్తగారు కొడుకును కాపాడటానికి ప్రయ త్నించగా నీలిమా ఆమెను కొట్టి, నేలకేసి కొట్టింది. కాళ్లతో తన్ని, తలను గోడకు బాదింది. ఫిర్యాదు చేస్తే చంపేస్తామని కూడా బెదిరించారని సమాచారం. పోలీసులు సీసీటీవీ ఫుటేజీ చూపించినా కేసు నమోదు చేయలేదని తెలుస్తోంది. నిందితుల ఒత్తిడి వల్లే వారు అలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. తర్వాత బాధితులు పెద్ద పోలీసు అధికారులను ఆశ్రయించడంతో ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. గ్వాలియర్ డీఎస్పీ రాబిన్ జైన్ ఈ ఘటనపై స్పందించారు. “ఆదర్శ్ కాలనీలో 1–2 రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. వైరల్ వీడియోలో ఒక కోడలు తన అత్తగారిని, భర్తను కొడు తు న్న దృశ్యాలు ఉన్నాయి. శారీరక హింసపై అధికారిక ఫిర్యాదు అందింది. మేము కేసు నమోదు చేశాము,” అని ఆయన అన్నారు.

# ‘అంటిలియా’ సీక్రెట్ వక్ఫ్ భూమిలో అంత పెద్ద ఇల్లు ఎలా కట్టారు

**ముంబై :**ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, భారతీయ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నివాసం ‘అంటిలియా’ మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటైన ముఖేష్ అంబానీ ‘అంటిలియా’ను దాదాపు రూ.15,000 కోట్లతో నిర్మించారు. అయితే ఈసారి ఈ ఇల్లు ధర లేదా అంబానీల గురించి కాకుండా వక్ఫ్‌కు సంబంధించిన వివాదంతో చర్చనీయాంశమైంది. ముఖేష్ అంబానీ ‘అంటిలియా’ వక్ఫ్ భూమిలో నిర్మించబడిందని కొందరు వాదిస్తున్నారు. అసలు ఈ వాదనలో ఎంత నిజం ఉందో తెలుసుకుందాం.

దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవేత్త అయిన ముఖేష్ అంబానీ ఇల్లు ‘అంటిలియా’ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఇటీవల పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడంతో ఈసారి చర్చ మొదలైంది. ముంబైలోని పెరేడ్ రోడ్ ప్రాంతంలో ఉన్న ‘అంటిలియా’ వక్ఫ్ బోర్డు భూమిలో నిర్మించబడిందని కొందరు ఆరోపిస్తున్నారు. 2002లో ముఖేష్ అంబానీ వక్ఫ్ బోర్డు నుంచి



దాదాపు రూ.21 కోట్లకు నాలుగున్నర లక్షల చదరపు అడుగుల ప్లాట్‌ను కొనుగోలు చేశారు.అయితే, 2005లో ఈ విషయం కోర్టుకు కూడా చేరింది. అప్పుడు మహారాష్ట్ర వక్ఫ్ బోర్డు ఈ విషయమై వాదనలు వినిపించింది. ఆ సమయంలో జరిగిన ఒప్పందంలో అప్పటి ఛైర్మన్, సీఈఓ పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డు భూమిపై ఉన్న దావా కారణంగా ఆ సమయంలోనే ఈ ఒప్పందం వివాదాస్పదమైంది. మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన ఒక నివేదికలో 1986లో కరీం భాయ్ ఇబ్రహీం అనే వ్యక్తి మత విద్య, అనాథ శరణాలయం కోసం వక్ఫ్ బోర్డుకు ఈ భూమిని ఇచ్చారని, అయితే బోర్డు దానిని అంబానీకి విక్రయించిందని పేర్కొన్నారు.వక్ఫ్ వద్ద ఎంత భూమి ఉంది?మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదిక ప్రకారం వక్ఫ్ బోర్డు ఆస్తులను వ్యక్తిగత ఉపయోగం కోసం విక్రయించకూడదు. ఈ విషయం చాలా కాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉంది. వక్ఫ్ భూమిపై దావా వేయడం ఇది మొదటిసారి కాదు, ఇలాంటి అనేక కేసులు ఉన్నాయి. 1950లో భారతదేశంలో వక్ఫ్ బోర్డు వద్ద కేవలం 52,000 ఎకరాల భూమి ఉండగా, 2025 నాటికి అది 9.4 లక్షల ఎకరాలకు పెరిగిందని అంచనా వేస్తే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

# జమిలీ ఎన్నికలపై కేంద్రం సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ :**జమిలీ ఎన్నికలు.. కొద్దికాలంగా దేశంలో అందరినీ షేక్ చేస్తున్న విషయం. బీజేపీ ఎప్పుడు దేశంలో ఒకేసారి ఎన్నికలు పెడుతుందోనని రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు, ప్రతిపక్ష కాంగ్రెస్ సహా అందరూ భయంతో వణికిపోతున్నారు. రాష్ట్రాల్లోని తమ పదవీ కాలం సైతం ప్రమాదంలో పడుతుందని పార్టీలన్నీ కంగారు పడుతున్నాయి. జమిలీ వస్తే బీజేపీకి లాభం అన్న ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో జమిలీ ఎన్నికలపై రోజుకో వార్త మీడియాలో ప్రచారం అవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా సంచలన ప్రకటన చేసింది.

కేంద్ర ఆర్థిక –కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ భావనపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. రాబోయే ఎన్నికల్లో ఇది అమలు చేయబడదని ఆమె స్పష్టం చేశారు. ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు రూ. 1 లక్షల కోట్లు ఖర్చు చేశారని, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఈ భారీ వ్యయాన్ని ఆదా చేయవచ్చని అన్నారు.“పార్లమెంటు – అసెంబ్లీ సభ్యులను ఎన్నుకోవడానికి ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ దాదాపు 1.5 శాతం వృద్ధి కలుగుతుంది. విలువ పరంగా, రూ. 4.50 లక్షల కోట్లు ఆర్థిక వ్యవస్థకు చేరుతాయి. ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ భావనకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ” అని ఆమె అన్నారు. కొన్ని పార్టీలు ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ చొరవపై “తప్పుడు ప్రచారం” చేస్తున్నాయని, దానిని గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని నిర్మలా సీతారామన్ ఆరోపించారు.2034 తర్వాత మాత్రమే ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నామని, అప్పటి రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పుడు పునాది వేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. “ఈ భావన అనేక సందర్భాల్లో విస్తృతంగా చర్చించబడింది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టినది కాదు. ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ 1960ల వరకు ఉనికిలో ఉంది. దీని ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకుని మద్దతు ఇస్తే ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ భావన దేశాన్ని ముందుకు తీసుకువెళుతుంది” అని కేంద్ర మంత్రి అన్నారు.దివంగత డీఎంకే నేత ఎం. కరుణానిధి ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ భావనకు మద్దతు ఇచ్చారని, అయితే ఆయన కుమారుడు, ప్రస్తుత ముఖ్య మంత్రి ఎం. కె. స్టాలిన్ తన తండ్రి అడుగుజాడలను అనుసరించడం లేదని, బదులుగా దానిని వ్యతిరేకిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ భావన ఎవ రిదో “పెంపుడు” ప్రాజెక్ట్ కాదని, దేశ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దీనిని రూపొందించారని నిర్మలా సీతారామన్ పునరుద్ఘాటించారు.దీంతో ఇప్పట్లో దేశంలో చేసినట్టైంది.

# నౌకలు వెళ్లేందుకు పైకెత్తే వంతెన.. తమిళనాడులో ఇంజనీరింగ్ అద్భుతం

**రామేశ్వరం:**రామ నవమి పర్వదినాన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమిళనాడుకు భారీ బహుమతులు అందించనున్నారు. దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ సముద్రపు వంతెనను జాతికి అంకితం చేయనున్నారు. ఈ వంతెన ప్రత్యేకత ఏమిటంటే దీని మధ్య భాగం పైకి కిందకు కదులుతుంది. తద్వారా నౌకలు ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లడానికి వీలు కలుగుతుంది. ఈ వంతెనకు నూతన పంబన్ వంతెన అని పేరు పెట్టారు. దీనితో పాటు రామేశ్వరం–తాంబరం (చెన్నై) మధ్య కొత్త రైలు సేవలను కూడా ప్రారంభించనున్నారు.

ఈ వంతెనను మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటలకు రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దర్శనం తర్వాత దాదాపు 1:30 గంటలకు అదే రాష్ట్రంలో 8,300 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన వివిధ రైలు, రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు.భారతీయ ఇంజనీరింగ్ అద్భుతందాదాపు 2.08 కిలోమీటర్ల పొడవు మరియు 700 కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించిన పంబన్ వంతెన కేవలం ఉక్కు, కాంక్రీటు నిర్మాణం మాత్రమే కాదు. ఇది భారతీయ ఇంజనీరింగ్ అద్భుతమైన విజయానికి చిహ్నం. రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించే ఈ వంతెనను విశ్వాసానికి, భవిష్యత్తుకు మార్గంగా కూడా చూడవచ్చు. ఈ వంతెన నిర్మాణం భారతీయ సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి చాటి చెప్పింది. దేశ మౌలిక



సదుపాయాల అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది.111 ఏళ్ల తర్వాత కొత్త రూపుపంబన్ వంతెనను మొదట 1914లో దక్షిణ భారతదేశంలోని రామేశ్వరానికి కనెక్టివిటీని అందించడానికి నిర్మించారు. ఇది భారతదేశపు మొట్టమొదటి సముద్రంపై నిర్మించిన రైలు వంతెన. 111 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఈ వంతెన సరికొత్త రూపుతో సిద్ధమైంది.నౌకలు, రైళ్లు సులభంగా రాకపోకలు

ఈ వంతెన ప్రత్యేకత ఏమిటంటే ఇది నౌకలు వెళ్లడానికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ వంతెన పొడవు 2.08 కిలోమీటర్లు. ఇందులో 18.3 మీటర్ల పొడవైన 99 స్పాన్‌లు, 72.5 మీటర్ల పొడవైన ఒక వర్టికల్ లిఫ్ట్ స్పాన్ ఉన్నాయి, ఇది 17 మీటర్ల ఎత్తు వరకు పైకి లేస్తుంది. కొత్త పంబన్ వంతెన పాత వంతెన కంటే 3 మీటర్లు ఎత్తుగా ఉంది. దీనివల్ల పెద్ద నీటిపై ప్రయాణించే భారీ నౌకలు కూడా సులభంగా వెళ్లడానికి వీలు కలుగుతుంది. నిరంతరాయంగా రైలు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. పంబన్ వంతెనపై రైలు గరిష్ట వేగం గంటకు 160 కిలోమీటర్లు అయినప్పటికీ, ప్రస్తుతం భద్రతా కారణాల దృష్ట్యా దీనిని గంటకు 80 కిలోమీటర్లకే పరిమితం చేశారు. బలమైన గాలులు వీచిన తర్వాత కూడా వంతెనపై ట్రాక్షన్ సిస్టమ్ సజావుగా పనిచేస్తుంది.ఈ వంతెనను నిర్మించడానికి దాదాపు 750 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ డైరెక్టర్ ఎంపీ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ కొత్త పంబన్ వంతెన రాబోయే 100 సంవత్సరాల వరకు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో రైలు రాకపోకలకు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. అయితే, ఈ వంతెన గంటకు 160 కిలోమీటర్ల వేగాన్ని కూడా తట్టుకోగలదు. కానీ రామేశ్వరం వైపు వంపు ఉండటం వల్ల భద్రతా దృష్ట్యా వేగాన్ని గంటకు 80 కిలోమీటర్లకే పరిమితం చేశారు.రైలు, రహదారి ప్రాజెక్టుల ప్రారంభదీంతో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులో 8,300 కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో చేపట్టనున్న వివిధ రైలు, రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

# టాటా మోటార్స్ షేర్ ఎందుకంత పతనమవుతోందో తెలుసా




**బ్రిటన్ :**బ్రిటన్ కు చెందిన లగ్జరీ కార్ల బ్రాండ్ లలో ఒకటి జాగ్వార్ ల్యాండ్ రోవర్. ఈ విలాసవంతమైన కార్లను అమెరికాకు ఎగుమతి చేయటం తెలిసిందే. కట్ చేస్తే.. తాజాగా అమెరికాకు ఈ కార్ల ఎగుమతిని తాత్కాలికంగా నిలిపేసినట్లుగా చెబుతున్నారు. ఎందుకిలా? అన్నది ఒక ప్రశ్న అయితే.. ఇటీవల కాలంలో టాటా మోటార్స్ సంస్థ షేర్లు పతనం కావటానికి కారణాల్లో ఇది ప్రధాన అంశంగా చెబుతున్నారు.ప్రపంచ దేశాలపై ట్రంప్ విధిస్తున్న ప్రతీకార పన్నును ఎలా అధిగమించాలన్న దానిపై జాగ్వార్ ల్యాండ్ రోవర్ కసరత్తు చేస్తోంది. ఇటీవల మన దేశంలోకి దిగుమతి అయ్యే వాహనాల మీద 25 శాతం టారిఫ్ విధిస్తున్నట్లుగా ప్రకటనల నేపథ్యంలో ల్యాండ్ రోవర్లను మరోసారి ఎగుమతిని తాత్కాలికంగా ఆపేసింది.బ్రిటన్ లో అతి పెద్ద కార్ల తయారీ సంస్థల్లో ఒకటైన జేఎల్ ఆర్ సంస్థ.. బ్రిటన్ లో సుమారు 38 వేల మందికి ఉపాధిని కల్పిస్తుంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో చోటు చేసుకునే ప్రభావాన్ని.. ఫలితాల్ని ఎలా మేనేజ్ చేస్తున్నారన్నది అసలు పాయింట్. ట్రంప్ ప్రతీకార సుంకాలతో చోటు చేసుకునే ప్రభావం.. ఒక నెల రోజుల పాటు ఎగుమతుల్ని నిలిపివేయాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు.రానున్న రెండు నెలలకు సరిపడా కార్లను అమెరికాకు ఇప్పటికే సదరు కంపెనీ ఎగుమతి చేసింది. ట్రంప్ ప్రతీకార సుంకాల నేపథ్యంలో జేఎల్ఆర్ మాత్రమే కాదు ఇతర ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు ఏం చేయాలన్న దానిపై కసరత్తులు చేస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ 4.30 లక్షల వాహనాల్ని అమ్మగా.. అందులో నాలుగో వంతు అమెరికాలోనే అమ్ముడయ్యాయి.ఇప్పుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలు టాటా సంస్థపై ప్రభావాన్ని చూపనున్నాయి. ఆ కంపెనీ కార్ల అమ్మకాల మీద ఎఫెక్టు ఖాయం. ఇది నెగిటివ్ గా ఉండే అవకాశం ఉండటంతో టాటామోటార్స్ షేర్లు పతనం అవుతున్నట్లుగా చెబుతున్నారు. ట్రంప్ సుంకాల్ని అధిగమించేందుకు వీలుగా ఏదైనా ప్రణాళికను సిద్ధం చేస్తేనే పరిస్థితుల్లో మార్పులు రావటం ఖాయమంటున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

# డ్రగ్స్ తో దొరికిన ఐటీ ఉద్యోగి.. అసలు విషయం తెలిస్తే అవాక్కే



**హైదరాబాద్ :**ఎంతో మంది కలలు కనే అమెరికా పౌరసత్వం అతడి సొంతం. చక్కటి ఐటీ ఉద్యోగం. అలాంటోడు చేసిన చెత్త పని గురించి తెలిస్తే అవాక్కు కావటమే కాదు.. సమాజంలో డ్రగ్స్ ఎంత లోతుల్లోకి వెళ్లాయన్న ఆందోళనకు గురి చేస్తుంది. తాజాగా హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు డ్రగ్స్ ను సరఫరా చేసే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ముంబయి నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ ను తరలించే ఈ ఇద్దరిలో ఒకరి బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే ఆశ్చర్యానికి గురి కావటం ఖాయం.హైదరాబాద్ లోని బేగంపేటకు చెందిన 29 ఏళ్ల తేజస్ కట్ట ఒక ఐటీ కంపెనీలో పని చేస్తుంటాడు. ఇతడి తల్లిదండ్రులు భారతీయులే. ఇతడు పుట్టిన ఏడాదికే ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్లిపోవటంతో అక్కడే చదువుకున్నాడు. అమెరికా పౌరసత్వం కూడా వచ్చింది. జాబ్ లో భాగంగా ముంబయికి వచ్చిన అతడు రెండేళ్లు పని చేశాడు. ఆ తర్వాత హైదరాబాద్ లోని ఒక కంపెనీలో జాబ్ రావటంతో బేగంపేటలో ఉంటున్నాడు.ఇతడు డ్రగ్స్ కు అలవాటు పడటంతో.. వాటికి సంబంధించిన వారితో పరిచయాలు పెంచుకున్నాడు. ఇందులో భాగంగా టోలిచౌకికి చెందిన 29 ఏళ్ల సోహైల్ అహ్మద్ తో పరిచయమైంది. ఇద్దరూ డ్రగ్స్ తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతుండేవారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కారులో ముంబయి వెళ్లి.. అక్కడ డ్రగ్స్ కొని హైదరాబాద్ కు తీసుకొచ్చి అమ్మే అలవాటు చేసుకున్నారు.ఎప్పటిలానే కొద్ది రోజుల క్రితం డ్రగ్స్ కొనుగోలు కోసం ముంబయి వెళ్లి..

వస్తున్న వేళలో వీరికి సంబంధించిన సమాచారాన్ని అందుకున్న ఎక్సైజ్ పోలీసులు హైదర్షాకోట్ లోని సన్ సిటీ వద్ద తనిఖీలు చేపట్టి.. తేజస్.. సోహైల్ ను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 32.5 గ్రాముల చెరస్.. 56 గ్రాముల ఎల్ ఎస్ డీ బ్లాట్లు.. 21 గ్రాముల ఓకుష్ గంజాయి.. రూ.లక్ష క్యాష్ ను.. కారును స్వాధీనం చేసుకున్నారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు షాక్.. ట్రంప్ వల్ల కొలువులు గోవిందా

**అమెరికా :**అమెరికా విధించనున్న కొత్త టారిఫ్‌ల కారణంగా భారత ఐటీ పరిశ్రమ రాబోయే రోజుల్లో సవాళ్లను ఎదుర్కోనుంది. ఈ టారిఫ్‌లు ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చు. అమెరికాలోని క్లయింట్లు తమ ఖర్చులను తగ్గించుకునేలా చేయవచ్చు. టారిఫ్‌లు నేరుగా ఐటీ సేవలపై లేనప్పటికీ, తయారీ, లాజిస్టిక్స్, రిటైల్ రంగాలలో ఉన్న భారతీయ కంపెనీల ప్రధాన అమెరికా క్లయింట్లు తమ బడ్జెట్‌లను కుదించుకోవడం వల్ల భారతీయ సంస్థలు ప్రభావితమవుతాయి. ఇది కొత్త ఒప్పందాలు కుదరడానికి ఎక్కువ సమయం పట్టేలా చేస్తుంది. కొనసాగుతున్న ప్రాజెక్ట్‌లు ఆలస్యం అవుతాయి. ఆదాయ వృద్ధిపై ప్రభావం చూపుతుంది.బెర్న్‌స్టీన్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్



వంటి ఆర్థిక సంస్థలు ఇప్పటికే భారతీయ ఐటీ రంగంపై తమ రేటింగ్‌లను తగ్గించాయి. రాబోయే రోజుల్లో కష్టాలు తప్పవని సంకేతాలు ఇస్తున్నాయి. భారతీయ సాఫ్ట్‌వేర్ ఎగుమతులకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది. %వి%190 బిలియన్ల ఎగుమతుల్లో 50శాతం కంటే ఎక్కువ వాటా అమెరికాదే. అమెరికాలో ఏదైనా ఆర్థిక అనిశ్చితి లేదా ఖర్చుల తగ్గింపు భారతీయ ఐటీని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.అధ్యక్షుడు ట్రంప్ కొత్త టారిఫ్ ప్రణాళికలు అమెరికాలో ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదాన్ని పెంచాయి. జె.పి. మోర్గాన్ ఈ అవకాశాలను 60శాతానికి పెంచింది. ఒకవేళ ఇది జరిగితే, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతీయ ఐటీ సంస్థలకు స్వల్ప లేదా అసలు వృద్ధి ఉండకపోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అవసరానికి మించిన ఖర్చులపై ఆధారపడే కంపెనీలు – అదనపు, అత్యవసరం కాని సాంకేతిక సేవలు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది. ఇటీవలి సంవత్సరాలలో వేగంగా అభివృద్ధి చెందిన అనేక పెద్ద, మధ్య తరహా భారతీయ ఐటీ సంస్థలు ఇందులో ఉన్నాయి.బిఎన్‌పి పారిబాస్ విశ్లేషకుడు కుమార్ రాకేష్ ఈ మందగమనం ప్రభావాలు సెప్టెంబర్ త్రైమాసికం నాటికి స్పష్టంగా కనిపిస్తాయని భావిస్తున్నారు. భారతీయ ఐటీ ఉద్యోగ మార్కెట్‌కు రాబోయే రోజులు అనిశ్చితంగా కనిపిస్తున్నాయి.

# ఘోర ప్రమాదం.. సీతారాముల కల్యాణం జరుగుతుండగా..




**జనగామ:** దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న వేళ జమగామ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. పాలకుర్తి మండలం వల్మిడి సీతారాముల కల్యాణోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. ఇవాళ (ఆదివారం) శ్రీరామ నవమి సందర్భంగా వల్మిడి గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. గ్రామస్థులంతా బంధుమిత్రులను పిలుచుకుని వేడుకకు హాజరయ్యేందుకు సిద్ధం అయ్యారు. పుణ్యస్నానాలు ఆచరించి అంతా వేదిక వద్దకు చేరుకున్నారు.

# వైసీపీ సోలో మిత్రులు లేరా వద్దా



**అమరావతి:**వైసీపీ పుట్టాక మూడు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసింది ఒకటి విజయం సాధించింది. అయితే ఇవన్నీ సోలోగానే. అంతా జగన్ క్రెడిట్ లోనే. ఓటమి కూడా ఆయనే తీసుకోవాలి అన్నది కూడా ఉంది. అయితే రాజకీయాలు ఒకప్పటిలా లేవు కాంగ్రెస్ పార్టీ ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు ఈ దేశాన్ని ఒంటి చేత్తో పాలించింది. ఎంతో సాధించింది కానీ ఈ రోజుకు చూస్తే కాంగ్రెస్ ఒంటరి పోరు అంటే ఆలోచిస్తుంది.తనకు నచ్చినా కాకపోయినా అందరితో కలసి వెళ్తోంది. అన్నీ పంచుకుంటోంది. అనేక రాష్ట్రాల్లో అలా కాంగ్రెస్ ఉనికిని కాపాడుకుంటోంది. దీని ఫలితాలు ఏదో నాటికి అయితే వస్తాయని బలంగా నమ్ముతోంది. ఇక ప్రాంతీయ పార్టీలలో బలంగా ఉన్న తమిళనాడులోని డీఎంకే సైతం పొత్తులు కడుతోంది.అలాగే తెలంగాణాలో బీఆర్ఎస్ కొంతకాలం లెఫ్ట్ పార్టీలతో దోస్తీ నెరపింది. ఉద్యమ కాలంలో అయితే ఎందరితోనో కలిసి కూడింది 2009 ఎన్నికల్లో టీడీపీతో 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునే ఎదిగింది. ఇక ఏపీలో చూస్తే జనసేన మొదటి నుంచి పొత్తులతోనే వస్తోంది. తెలుగుదేశం గురించి చెప్పాల్సింది వేరేగా లేదు పొత్తులకే కొత్త భాష్యం చెబుతూ ఎప్పటికప్పుడు ఎదుగుతూ వస్తోంది. పొత్తుల వల్ల అత్యధికంగా లాభపడిన పార్టీగా కూడా టీడీపీకి పేరుంది.మరి రాజకీయం ఇంతలా విపులంగా గతాన్ని వర్తమానాన్ని విడమరచి చెబుతూంటే వైసీపీ మాత్రం సోలో గీతాలన ఆలపిస్తోంది. ఒంటరి పోరుకే రెడీ అంటోంది ఆ పార్టీ నాయకులు అదే మాట మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని ఏకంగా టీడీపీ కూటమిలో కలిపేయడం ద్వారా అంబటి రాంబాబు తమకు ఎప్పటికీ ఇండియా కూటమి వైపు వెళ్ళే ఉద్దేశ్యమే లేదని చెప్పేశారు.అలాగే ఏపీలో వామపక్షాల విషయం కూడా వైసీపీ పట్టించుకోవడం లేదు ఇప్పటిదాకా పార్టీ ఒంటరిగానే ఆందోళనలు చేసింది. ఫ్యూఅర్ లో కూడా అదే రకమైన ఆలోచనలో ఉంది. నిజానికి చూస్తే ఏపీలో వామపక్షాలను కలుపుకుని పోతే వైసీపీకి బెటర్ అన్నది ఉంది. వారికి బలం తక్కువగా ఉన్నా సిద్ధాంత బలం ఎక్కువ.

పైగా వారు ఉద్యమాలు చేస్తే అవి జనమలోకి బాగా వెళ్తాయి. వారి దన్ను ఉంటే వైసీపీ నిరసనలూ హైలెట్ అవుతాయి. కార్మిక వర్గాలలో బలమైన సంఘాలు వారికి ఉన్నాయి. ప్రతీ నియోజకవర్గంలో కనీసంగా రెండు వేల ఓట్ల దాకా వామపక్షాలకు ఉంది అని ఒక లెక్క చెబుతారు.మరి ఢీ అంటే ఢీ కొడుతున్న ఏపీ రాజకీయాల్లో ప్రతీ ఒక్క ఓటీ కీలకమే అని వేరేగా చెప్పాల్సింది లేదు. ఆ విధంగా చూసుకుంటే కనుక కామ్రేడ్స్ లో చెలిమి వైసీపీకి మేలు అని అంటున్నారు. వారు చాలా వేగంగా జనాల ఒపీనియన్ ని చేంజ్ చేయగలరు అని అంటారు. వైసీపీ తానుగా విమర్శించే జనాలలో వచ్చే ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. అదే కామ్రేడ్స్ చేసే విమర్శలకు ఒక విలువ గౌరవం ఉంటాయని అంటున్నారు.అయితే వైసీపీ ఆలోచనలు మాత్రం ఒంటరి పోరుకే సై అన్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. మరో నాలుగేళ్ళలో ఎన్నికలు ఉన్నాయి. ఇంకా చాలా దూరం ఉంది. ఈ మధ్యలో ఏమైనా మార్పులు ఉంటాయా లేదా అన్నది తెలియదు కానీ వైసీపీ అధినాయకత్వం ధోరణి చూస్తే కనుక ఒంటరి పోరుకే రెడీ అన్నట్లుగానే ఉంది అని అంటున్నారు. వామపక్షాలు కూడా వైసీపీ ఫిలాసఫీ తెలుసు కాబట్టి ఆ వైపుగా ఎలాంటి ఆశలు పెట్టుకోవడం లేదు అని కూడా అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలతో బలంగా ఉన్న ఏపీ రాజకీయాల్లో వైసీపీ ఒంటరి పోరు ఆ పార్టీకి ఏ మేరకు మేలు చేస్తుంది. ఏ తీరం చేరుస్తుంది అన్నది అయితే వేచి చూడాల్సిందే మరి.

# అయోధ్య రాముడికి 'సూర్య'తిలకం.. చూసి తీరాల్సిన అద్భుతం

**ఉత్తరప్రదేశ్ :**నేడు దేశమంతా శ్రీరామ నామస్మరణతో పులకించిపోతోంది. భక్తులు రామయ్య ఆలయాలకు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగలా జరుగుతున్నాయి. గత ఏడాది జనవరిలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి. ఈ శుభ సందర్భంగా అయోధ్య ఆలయంలో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కిరణాలు తిలకంలా ప్రకాశించాయి. ఈ అపురూప ఘట్టాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ నిర్మాణం సమయంలోనే సూర్య కిరణాలు స్వామివారి నుదిట తిలకం దిద్దేలా శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ అద్భుత దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అయోధ్య రామాలయం నిర్మాణం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు, నిపుణులు మరియు కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సంయుక్తంగా అయోధ్య రామాలయంలో ఈ సూర్య తిలకం



వ్యవస్థను ఏర్పాటు చేశారు. గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా దీనిని రూపొందించారు. –కటకాలతో ప్రత్యేక ఏర్పాట్లు:రామయ్య విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడటానికి ఆలయం మూడవ అంతస్తులో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. కుంభాకార – పుటాకార కటకాలను ఉపయోగించి, వాటిని పైపులతో అనుసంధానించి ఒక ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించారు. ఆలయం పైభాగంలో సూర్యకాంతిని గ్రహించడానికి ఒక పరికరం ఏర్పాటు చేశారు. అక్కడ గ్రహించిన కాంతి, పైపుల లోపల అమర్చిన కటకాల ద్వారా ప్రసరించి, బాలరాముడి నుదుటిపై అచ్చంగా తిలకం వలె కనిపిస్తుంది. ఈ అద్భుత దృశ్యాన్ని చూడటానికి భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.ప్రతి శ్రీరామ నవమి రోజున ఈ సూర్య తిలకం ఆవిష్కృతం అవుతుంది. దీని కోసం ప్రత్యేకమైన మెకానిజం ఉంది. గేర్ టీత్ మెకానిజం ద్వారా 365 రోజులు సూర్యకాంతిని గ్రహించే అద్దం కదులుతూ ఉంటుంది. సరిగ్గా శ్రీరామనవమి సందర్భంగా, అది నిర్ణీత స్థానానికి చేరుకుంటుంది, తద్వారా సూర్య కిరణాలు బాలరాముడి నుదుటిపై తిలకంలా పడతాయి. ఈ ఆలయ నిర్మాణంలో కేవలం వాస్తు శాస్త్రాన్నే కాకుండా, అనేక శాస్త్రీయ , సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని స్పష్టమవుతోంది.గత ఏడాది రాముడి ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత అయోధ్య రామాలయానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. కోట్లాది మంది భక్తులు అయోధ్యకు వచ్చి బాలరాముడిని దర్శించుకుని ఆయన ఆశీర్వాదాలు పొందుతున్నారు. మహాకుంభమేళా సమయంలో త్రివేణి సంగమంలో చేశారు.

# డుగ్.. డుగ్.. ఇక బంద్! తెలంగాణలో బుల్లెట్ బండి బ్యాన్



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిళ్ల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ వాహనాల నుండి వెలువడే అధిక శబ్దం ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుండటంతో ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తోంది. తరాలు మారుతున్నా బుల్లెట్ బండికి ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. యువతరం దీనిపై ప్రత్యేకమైన అభిమానాన్ని కలిగి ఉంటారు. అయితే, కొందరు వ్యక్తులు తమ వాహనాల నుండి వచ్చే శబ్దాన్ని పెంచడానికి, అందరి దృష్టిని ఆకర్షించడానికి పెద్ద పెద్ద, అనధికారిక సైలెన్సర్‌లను అమర్చుకుంటున్నారు. దీనివల్ల రోడ్లపై ప్రయాణించేటప్పుడు చుట్టుపక్కల నివాసితులు, ఇతర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.బుల్లెట్ బండి నుండి వచ్చే అధిక శబ్దం కేవలం ఇబ్బందికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యపరంగా కూడా ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఈ శబ్ద కాలుష్యం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అంతేకాకుండా, రహదారులపై వెళ్తున్నప్పుడు బుల్లెట్‌ల నుండి వచ్చే హఠాత్ మరియు పెద్ద శబ్దాలు ఇతర వాహనదారుల ఏకాగ్రతను దెబ్బతీస్తాయి, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా పెరుగుతున్నాయని ట్రాఫిక్ పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడంలో ఆలస్యం జరగడం, డ్రైవింగ్‌పై సరైన దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు. ఇలాంటి అధిక శబ్దం చేసే బుల్లెట్ బండ్లను నడపడం వల్ల వాహనదారులకు కూడా వినికిడి సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. బుల్లెట్ బైక్‌లకు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్‌లను ఉపయోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన 80 మందికి పైగా వాహన దారులపై కేసులు నమోదు చేసినట్లు ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ఎవరైనా తమ బుల్లెట్ బండ్లకు అనధికారిక సైలెన్సర్‌లను బిగిస్తే వారిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. వాహనాలను సీజ్ చేయడం, భారీ జరిమానాలు విధించడం వంటి చర్యలు కూడా తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల సాధారణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధిక శబ్ద కాలుష్యం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే, బుల్లెట్ బండిని ఇష్టపడే కొంతమంది మాత్రం ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం కొందరి నిర్లక్ష్యం వల్ల అందరినీ ఇబ్బంది పెట్టడం సరికాదని వారు వాదిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, ప్రజల ఆరోగ్యం , భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనలు మరింత కఠినంగా అమలు చేయబడే అవకాశం ఉంది.

# ట్రంప్ టారిఫ్ లను ఎద్దేవా చేస్తూ చైనా ఏఐ వీడియో

**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను చైనాకు చెందిన ఓ వార్తా సంస్థ వ్యంగ్యంగా విమర్శించింది. చిన్న దేశం, పెద్ద దేశం, మిత్ర దేశం, శత్రు దేశం అనే తేడా లేకుండా ట్రంప్ సుంకాలను పెంచడంపై చైనా గ్లోబల్ టెలివిజన్ నెట్‌వర్క్ రెండు నిమిషాల 45 సెకన్ల నిడివి గల ఓ వీడియోను రూపొందించింది.ట్రంప్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న 'విమోచన దినం' అంటే చాలా మంది అమెరికన్ల జీతాలు తగ్గించడమేనని, వారి ఖర్చులు పెంచడమేనని ఆ వీడియో ఎద్దేవా చేసింది. ట్రంప్ చర్యల వల్ల తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్లు నష్టపోయాయని గుర్తు చేసింది. సుంకల కారణంగా అమెరికన్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆ వీడియోలో



చూపించారు. టారిఫ్‌ల ప్రకటన రోజును 'విమోచన దినం'గా అభివర్ణించడంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాల ధరలు పెరిగిపోవడంతో పాటు వాహనాల తయారీపై సుంకల ప్రభావాన్ని కూడా ప్రస్తావించారు.ఇదిలా ఉండగా మరో మీడియా సంస్థ కూడా ఇదే తరహాలో ఒక వీడియోను విడుదల చేసింది. అందులో ఒక కృత్రిమ మేధస్సు రోబోను 'టారిఫ్'గా చూపించారు. వాణిజ్య యుద్ధం, అశాంతికి దారి తీసే అధిక సుంకాలను భరించలేక ఆ రోబో తాను నిర్వీర్యం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆ వీడియోలో ఉంది.భారత్‌తో సహా పలు దేశాలపై ట్రంప్ పరస్పర సుంకాలు విధించారు. దీని కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగం, ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు ఆర్థిక నిపుణులు అనుమానిస్తున్నారు.

# శ్రీరామచంద్రుని ఆదర్శాలు ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- దశరథ తనయునిగా, సీతాపతిగా, ప్రజాపాలకుడిగా రాముని జీవితం ఆద్యంతం ఆదర్శనీయమే : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట** శ్రీరామచంద్రమూర్తి మానవునిగా భూమిపైకి రావడం వెనకున్న అర్థం, పరమార్థం గురించి నేటి యువత తెలుసుకోవాలని, కష్టనష్టాలు, సుఖదుఖాలు, ఆశనిరాశలకు అతీతంగా మానవ జన్మను ఎలా సార్థకం చేసుకోవాలో ఆ పురుషోత్తముడు ఆచరరించి మరీ మనకు తెలియచేశాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మద్దిమల్లయ్య వీధిలోని రామాలయంలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో, పండరీపురం 4వ లైన్లో పిల్లలమర్రి శ్రీనివాసరావు మిత్రబృందం నిర్వహించిన నవమి వేడుకల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కల్యాణోత్సవం అనంతరం ప్రత్తిపాటి శ్రీరాముని జీవిత విశేషాల గురించి తెలియచేశారు. ఇచ్చినమాటకు కట్టుబడిన దశరథతనయునిగా, తనవెంట వనవాసానికి వచ్చిన భార్యను రక్షించే సీతాపతిగా, ప్రజల అభీష్టమెరిగి, వారిని రక్షించే గొప్ప పాలకునిగా శ్రీరాముని జీవితంలోని ప్రతి ఘట్టం నేటితరానికి ఆదర్శనీయమని పుల్లారావు తెలిపారు. రాముని గుణగణాలు, ఆదర్శాలు, ఆచరణలో కొంతైనా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా నేటియువత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. సాంకేతికత మోజులో పడి సమయాన్ని వృథా చేసుకుంటున్న నేటియువత, రోజులో కొంత సమయమైనా ఆధ్యాత్మిక చింతనతో గడపాలని ఎమ్మెల్యే సూచించారు. దైవప్రార్థన, దైవానుగ్రహంతో ప్రతి ఒక్కరి నడత, నడవడిక, జీవితం కొంతైనా మారుతుందన్నారు. స్వామివివేకానంద తన గురువు రామకృష్ణ పరమహంస చూపిన సన్మార్గంలో నడిచి, ప్రపంచానికే ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టిడిపి నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దిబోయిన శివ, కక్కెర నాగేశ్వరరావు, శివమ్మ, తియ్యగూర యశ్వంత్ రెడ్డి, కనమర్లపూడి రమేష్, లక్ష్మి తిరుమల, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు,తుబాటిశ్రీహరి,తదితరులుపాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**దేవరపల్లి** దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో కొత్తపేట పురాతన రామాయణంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు మొక్కపాటి శేఖర్ శర్మ ఆధ్వర్యంలో పల్లంట్ల గ్రామస్తులు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ ఆచంట కనకారావు పద్మావతి దంపతులు పీటల మీద కూర్చుని సీతారాముల కళ్యాణం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం ఆలయం వద్ద పానకం మరియు తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు శ్రీరాముని దర్శించుకున్నారు అనంతరం మాట్లాడుతూ 1950 సంవత్సరంలో నిర్మించిన రామాలయం శిధిలావస్థలో ఉంది దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పరిశీలించి పురాతన ఆలయాలు నిర్మాణానికి సహకరించాలని కోరినారు మరియు స్వతంత్ర పోరాటం టైం లో నిర్మించబడి ఆలయం అని పేర్కొన్నారు అలాగే మండలంలో దేవరపల్లి మెరక వీధి కోదండరామ ఆలయం, పల్లపు వీధి రామాలయం, చంద్రబాబు నాయుడు కాలనీలో రామాల యంలో శ్రీరామనవమి వేడుకలు సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పల్లంట్ల గ్రామంలో జరిగిన వేడుకల్లో గ్రామ పెద్దలు ఆచంట కృష్ణారావు, గ్రామ మాజీ సర్పంచ్ ఆచంట బ్రహ్మానందం,మొగల్లులక్ష్మణరావు, ఈడుఎ ుగంటిప్రసాద్,మద్దిపాటిశ్రీనివాసరావు,పాల్గొన్నారు



# పాత బస్టాండ్ లో శ్రీరామ నవమి వేడుకలను ప్రారంభిం చిన కేంద్ర మంత్రివర్మ,ఎమ్మెల్యే అంజిబాబు..





**,భీమవరం** భీమవరం పాత బస్టాండ్ ఆవరణలో బస్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలను కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్దంగా గత 26 ఏళ్లుగా శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించడం అభినం దనీయవనిఅన్నారు.ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజ లను నిర్వహించారు.అనంత రం కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబులను టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరావు, బస్ ఓనర్స్ అండ్ వర్కర్స్ సభ్యులు సత్కరించారు. అధి క సంఖ్యలో కళ్యాణ మహెూత్స వాన్ని తిలకించారు. కార్యక్ర మంలో పొత్తూరి బాపిరాజు, చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, చల్లా రాము, పూర్ణచంద్ర రావు, ముత్యాల బుజ్జి, బస్ ఓనర్స్ అండ్ వర్కర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య విద్య రంగాలకు చీడే అందించిన సేవలు ఎనలేనివి



**భీమవరం :** వైద్య విద్య రంగాలకువైద్య విద్య రంగాలకు అజరామ రాసేవాలందించిన డా చీడే సత్యనారాయణ ఒక వ్యక్తి కాదని, ఒక మహా సంస్థని, అయన వందోవ పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తామని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో డా చీడే నివాసంలో సీఎస్ఎన్ కళాశాల వ్యవస్థాపకులు సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా వైద్య సేవలో భీమవరంతోపాటు రెండు జిల్లాల చంటిపిల్లలకు అయన అందించిన సేవలు ఎనలేనివని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ అవార్డులు సాధించారని అన్నారు. వారి కుమారుడు స్వర్గీయ చీడే సురేష్ పేరిట ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచిత విద్యనందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, గన్నాబత్తుల శ్రీనివాస్, ఆరేటి ప్రకాష్, చినిమిల్లి వెంకటరాయుడు, డివివి ప్రసాద్, పుప్పాల శేషు, శోభ, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీరాముని స్ఫూర్తితో ఉన్నత విలువలకు కట్టుబడాలి

**శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ**



**చిలకలూరిపేట** ఈ శ్రీరామనవమి ప్రతి ఇంట్లో అందరికీ సుఖసంతోషాలను, ఆరో గ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ ప్రజలకు, జనసైనికులకు, వీర మహిళలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఆ రాముడిని స్ఫూర్తిగా భావించి ఉన్నత విలువలకు కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారన్నారని, శ్రీరాముడి అనుగ్రహంతో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజలు సుభిక్షంగా నిలవాలని ఆకాంక్షించారు.

# కళ్యాణ.. కమనీయం





**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** శ్రీరామనవమి సందర్భంగా ప్రతి వీధిలోను ప్రతి గ్రామంలోనూ సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు. నియోజకవర్గంలోని పెంటపాడు మండలం కస్పా పెంటపాడు లోని బైరాగి మఠంగా పిలవబడే వేణుగోపాలస్వామి సన్నిధానంలో సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ దంపతులు సీతారాములకు ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు మేళ తాళాల మధ్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి దంపతులు పట్టు వస్త్రాలు స్థాపించారు. మాజీ ఎమ్మెల్యే ఈలి నాని నూతన వస్త్రాలు బహుకరించారు. అనంతరం చేపట్టిన భారీ అన్న సమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణాన్ని తిలకించిన వారిలో జనసేన నాయకులు యువనేత బొలిశెట్టి రాజేష్, వర్తనపల్లి కాశి, పిల్ల బాబి, ముఖేష్, చాపల రమేష్, గంధం సతీష్, దాసరి అప్పన్న పాల్గొన్నారు. పట్టణంలోని సీతారాంపేటలో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణాన్ని నిర్వహించారు. కొవ్వూరి గాంధీ రెడ్డి వాణిజ్య సముదాయం వద్ద నిర్వహించిన సీతారాముల కళ్యాణ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శోభారాణి పాల్గొన్నారు. పెద్ద తాడేపల్లి లోని గాయత్రి కల్యాణ మండపంలో బ్రాహ్మణ సేవా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలోప్రవశ్రీనివాస్దంపతులుపాల్గొన్నారు

# డా బాబు జగజీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలి మెరిపే రాజేష్





**భీమవరం:** స్వాతంత్ర్య సమరయోధ ుల సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి వేడు కలు భీమవరం మండలం గొల్ల వానితిప్ప గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ కి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మెరుపే రాజేష్ మాదిగ మాట్లాడుతూ ఈ దేశ పునర్నిర్మాణం కోసం దేశ స్వాతంత్రం కోసం పీడిత వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగజీవన్ రామ్ తన జీవితకాలం పాటు పడ్డారని అన్నారు. కేంద్ర మంత్రిగా రైల్వే తంతి తపాలా రక్షణ శాఖ వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసే ఆ శాఖల కే వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. తన రాజకీయ జీవితంలో ఓటమి నేతగా ఎదిగి దేశ ఒక ప్రధానిగా విశేష సేవలు అందించారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసి జైలుకెళ్లి దళిత సమాజాన్ని ఉద్ధరించడం కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నడిపి దేశ పునర్నిర్మాణం కోసం పాటుపడిన బాబు జగజీవన్ రామ్ కి నేటికీ భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని తక్షణమే కేంద్ర ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారుమంచి నగేష్ పాల్ కారుమంచి నరేష్ మెరిపే సురేష్ మెరిపే చినబాబు మంద అరవిందు కొల్లి చంటి తాతపూడి కళ్యాణ్ తాతపూడి నవీన్ నామాల రవీంద్ర నామాల తారక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టులో పాస్టర్ ప్రవీణ్ హత్యకు నిరసనగా శాంతియుత ర్యాలీ





**శ్రీశైలం ప్రాజెక్ట్:** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని అన్ని చర్చిల సంఘ కాపరులు సంఘ పెద్దలు యవనస్తులు సంఘంలోని విశ్వాసులు సహెూదరీ సహెూదరులు అందరు కూడా రాజమండ్రి సమీపంలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు నిరసనగా శ్రీశైలం ప్రాజెక్టులోని ఐక్య క్రైస్తవ సంఘం సమైక్య వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్టోర్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కేసు విషయంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని క్రైస్తవులు పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ గొప్ప క్రైస్తవ పరిచర్య చేసిన ప్రవీణ్ పగడాల చనిపోవడం చాలా బాధాకరమని వారి సంఘం ఇంకా వర్ధిల్లాలని వారి భార్యామణి సంఘాన్ని ముందుకు తీసుకెళ్లే సామర్థ్యాలు దేవుడు కృప అనుగ్రహించాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించారు క్రైస్తవుల ఐక్యత అనే నినాదాలతో ఆ ప్రాంగణమంతా దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, రాజు,బెంజిమెన్, దానియేలు, తిమోతి, మార్క్,జోసఫ్,చిన్న యోహాను,చార్లెస్,సురేష్, ప్రేమయ్య, సామ్యూల్ రాజు,ప్రసాదరావు,బాలరాజు,జేమ్స్,నాగభూషణం, దీపక్, సిలువరాజ్,హనానన్య, ప్రభు, కిషోర్, మరియు సంఘ పెద్దలు శ్యాంబాబు, చిట్టిబాబు,ప్రభుదాస్, ఇశ్రాయిల్ కొండయ్య, ఇమ్మానియేల్, పాపయ్య,రవి పాల్గొన్నారు.

# నేటి ఆరోగ్యమే రేపటి ఉజ్వాల భవిత

## (07 ఏప్రిల్ "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)

ఆరోగ్యమే ప్రగతికి సోపానం. ఆరోగ్యమే ఆనంద మహాభాగ్యం. శారీరక మానసిక ఉల్లాసానికి ఊతం సణపూర్ణ ఆరోగ్యమే. దీర్ఘాయువు, మహదానంద హేతువు కేవలం మన ఆరోగ్యం మాత్రమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ఏవి లేకపోయినా ఆరోగ్యం వరంగా పొందిన వారు మాత్రమే భాగ్యవంతులని, అన్నీ ఉండి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు నిరు పేదలుగానే పరిగణించాలి. కరోనా విపత్తు తర్వాత ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రాధాన్యత అవగతం అయ్యింది. నేటి అత్యాధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా హరిస్తూనే ఉన్నాయి, ఆసుపత్రుల గిరాకీలు పెరుగుతూనే ఉన్నాయి.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2025 ఇతివృత్తం:

ప్రపంచ ఆరోగ్య సంస్థను ఏర్పాటు చేసిన శుభ సందర్భానికి గుర్తుగా 1950 నుంచి ప్రతి ఏట 07 ఏప్రిల్న విశ్వవ్యాప్తంగా "ప్రపంచ ఆరోగ్య దినం" లేదా "వరల్డ్ హెల్త్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2025ను "ఆరోగ్యమే ప్రాధాన్యం, ఆరోగ్యమే భవిష్యత్తు ఆశ (హెల్దీ బిగినింగ్ : హెూప్స్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. నేటి మాతాశిశు ఆరోగ్యమే రేపటి సౌభాగ్య భవితకు పునాది అని ప్రచారం చేయడం తప్పనిసరి. మాతృ శిశు మరణాలను కట్టడి చేయడం, గర్భిణులకు పోషకాహారం అందించడం,నవజాత శిశువులను పూలలో పెట్టి కాపాడుకోవడం, మహిళాలోక ఆరోగ్యానికి ఊపిరులూదడం లాంటివి నిరంతరం విధిగా కొనసాగాలి. నేటి ఆధునిక యుగంలో సహితం సాలీనా 3 లక్షల గర్భిణి స్త్రీలు మరణించడం, 2 మిలియన్లకు పైగా శిశువులు తొలి మాసంలోనే ప్రాణాలు వదలడం, 2 మిలియన్స్ బిడ్డలు గర్భంలోనే ప్రాణాలోదలడం విచారకరం.

సరళ జీవనశైలినా విధిగా పాటించడం:

వేకువజామున నిద్ర లేవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, సరళ ఆహారపు అలవాట్లను పాటించడం, తగు సమయం నిద్ర పోవడం, సమయపాలన పాటిస్తూ దినచర్యను అనుసరించడం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, రాత్రి 9 గంటలకు నిద్రించే అలవాటు చేసుకోవడం, పోషకాహారం పరిమితంగా తీసుకోవడం లాంటివి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని తెలుసుకొని అనుసరించే ప్రయత్నం చేద్దాం. ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన కల్పించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల వివరణలు, మానసిక ఆరోగ్య ప్రాధాన్యం, వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయడం, మాతాశిశు ఆరోగ్యం గూర్చి ప్రచారం చేయడం, ఆరోగ్యాన్ని మింగజూస్తున్న దురలవాట్ల పట్ల హెచ్చరికలు చేయడం లాంటివి ఈ రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యకర కుటుంబాలు, పౌర సమాజానికి పునాదులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ మాత్రమే అని తెలుసుకుంటూ, నేటి వైద్య ఆరోగ్య పెట్టుబడి రేపు వందల రెట్ల అభివృద్ధికి పునాదులుగా మారతాయని తెలుసుకుందాం.

సమోన్నత సంతోషం, కుటుంబ శ్రేయస్సు, శాంతియుత సమాజ నిర్మాణానికి ఆరోగ్యమే వరప్రసాదమని తెలుసుకుందాం. నేటి తల్లులు, రేపటి తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుమతిగా అందజేద్దాం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం :** ప్రతీ పౌరుడు శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. 32వ వార్డులోని పలు సీతారామాలయాల్లో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్ కందుల నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని ఎవరు రక్షిస్తారో వారిని ధర్మం రక్షిస్తుందని అన్నారు. రాముడు ఏం చేసినా ధర్మ రక్షణకోసం చేశాడని తెలిపారు. భగవాన్ రామ్ ధర్మ స్థాపనకు మార్గదర్శకుడని అన్నారు. భారత దేశ సంస్కృతి.. సంప్రదాయాలకు రాముడు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు భగవాన్ శ్రీరామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన మార్గంలో నడిచి దేశాభివృద్ధికి పాటు పడాలని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మంచి పాలన సాగుతోందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తోందని వెల్లడించారు.

## డా.కంచర్ల సహకారంతో క్రిష్ణదేవీపేట రామాలయంలో తీర్థప్రసాద వితరణ

**విశాఖపట్నం :** ఉపకార ట్రస్ట్ ద్వారా రామనామ జపంతో మార్మోగిన అల్లూరి నడయాడిన పాతూరు గ్రామం (క్రిష్ణదేవీపేట, గొలుగొండ గ్రామ, గ్రామాన శ్రీరామనామ జపం జరగాలని, ప్రతీ గ్రామంలోనూ రామాలయాలు అభివృద్ధి చెందాలని అపుడే గ్రామాలు శుభిక్షింగా ఉంటాయని కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డ, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు తెల్లదొరలపై తిరగబడిన ప్రాంతం.. మన్యం పితూరీ ఉద్యమం ప్రారంభమైన గడ్డ క్రిష్ణదేవీపేట(పాతూరు)లోని రామాలయంలోని తీర్ధ ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. డా.కంచర్ల సహకారంతో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పందిరి సత్యన్నారాయణ, ఉపసర్పంచ్ సహదేవుడు గ్రామ పెద్దలు విలేఖరి సత్యన్నారాయణ, చుక్కల సత్యన్నారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు రమణ, చైతన్యబాబు, గ్రామంలోని యువత మేకా భాస్కర్ పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద వితరణ దాత డా.కంచర్ల అచ్యుతరావు తన సందేశాన్ని కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) ఉపాధ్యక్షులు పి.బాలభాను(ఈరోజు బాలు) ద్వారా కమిటీకి తెలియజేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న క్రిష్ణదేవిపేట(పాతూరు) గ్రామంలోని రామాలయంలో తనవంతుగా శ్రీరామనవమికి తీర్ధ ప్రసాద వితరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆశ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు ప్రజందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. రామాలయ నిర్మాణంలో తనవంతు సహకారం అందిస్తామని.. త్వరలోనే గ్రామంలోని రామాలయాన్ని సందర్శించి రాములోరికి పూజాది కార్యక్రమాలు చేస్తామని అన్నారు. గ్రామంలో రామనామ జపం నిత్యం జరగాలన్నారు. ఎక్కడైతే రామాలయాలు అభివృద్ధి చెందుతాయో ఆ గ్రామాలు శుభిక్షంగా ఉంటాయని తన ప్రగాఢ నమ్మిక అన్నారు. నిర్వాహకులు పందిరి సత్యన్నారాయణ, విలేఖరి సత్యన్నారాయణ, మువ్వల బుజ్జిలు మాట్లాడుతూ, నిర్మాణ దశలో ఉన్న రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా పెద్ద ఎత్తున జరిగిన తీర్ధ ప్రసాద వితరణకు రూ.10వేలు ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం జరగడానికి కారకులైన అన్నదాత, జర్నలిస్టుల పాలిటన ఆత్మబంధువు డా.కంచర్లపై శ్రీరామచంద్రమూర్తి దీవెనలు ఉండాలని, మరింత మందికి సహాయం చేసే అనుగ్రహం బగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షించారు.

## సాగర్ నగర్ ఇస్కాన్ లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం



**విశాఖపట్నం :** సాగర్ నగర్ ఇస్కాన్ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారంఅత్యంత వైభవోపేతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం 8గం.30 ని.లు నుండి శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ మూర్తులను మందిర ఆవరణలో ఊరేగించి మంగళ వాయిద్యాలతో మందిర ంలోకి ఇస్కాన్ సాగర్ నగర మందిర అధ్యక్షులు శ్రీమాన్ సాంబ దాస్ ప్రభుజీ మరియు నితాయి సేవిని మాతాజీ ఆహ్వానం పలికి అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపంలోకి ఆహ్వానించి ఆశీనులను చేశారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో అత్యంత వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించారు. సుమారు 100 మంది దంపతులు ఈ కళ్యాణోత్సవంలో ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగింది. అలాగే వెయ్యి మంది భక్తులకు విందు ప్రసాదం వితరణ జరిగింది. సాయంత్రం కార్యక్రమంలో భాగంగా ఉత్సవ మూర్తులకు నవరసాలతో అభిషేకం చేసారు. మరియు శ్రీరామ కథ ప్రవచనం మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బీజేపీ కి కార్యకర్తలే పార్టీకి పునాది

**విశాఖపట్నం :**
భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవము,పద్మనాభ మండలం . కార్యకర్తలే పార్టీకి పునాది.రూపాకుల రవికుమార్ కన్వీనర్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆంధ్ర ప్రదేశ్ . బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పద్మనాభం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు తమటపు నాగమణి జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు . ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మహిళా రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీదే అని అన్నారు . మహిళా సాధికారతే లక్ష్యముగా మోడీ అడుగులు వేస్తున్నారని అన్నారు . నేడు దేశములో ప్రధాని మోడీ కృషి వలన వివిధ రంగాలలో మహిళలు ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ 1980వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో ప్రయాణం సాగించిన బిజెపి , ప్రధాని మోడీ నేతృత్వంలో 2014 నుంచి నేటి వరకు దేశమును ప్రగతి



పదములో నిలుపుటకు కృషి చేస్తున్నారని అన్నారు . శ్యాం ప్రసాద్ ముఖర్జీ , పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ , భారతరత్న పురస్కార గ్రహీతలు లాల్ కృష్ణ అద్వానీ , వాజ్పాయ్ మొదలగు వారి కృషితో నేడు దేశము ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని అన్నారు . 10 కోట్ల మందికి పైగా కార్యకర్తలు ఉన్న అతి పెద్ద పార్టీ బిజెపి అని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా రెడ్డిపల్లి గ్రామంలో మండల మాజీ బిజెపి అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు , కురపల్లి గ్రామంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు పాలూరి కృష్ణారావు , రేవిడి గ్రామంలో మండల బిజెపి కార్యదర్శి గ్రామంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మచ్చ సోమేశ్వరరావు , ప్రధాన కార్యదర్శిలు సీరపు వెంకటరావు , కలగర్ల పేర్రాజు పర్యవేక్షణలో జండా వందనములు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు , సిహెచ్ కృష్ణ , అప్పన్న , కే సత్యవతి , గద్ద అప్పలనాయుడు , పి జేబీ కుమార్ వానపల్లినారాయణరావు డాక్టర్ వాయునందన రావు చెన్నయ్య శంకర్రావు గణేషు పవన్ ప్రసాద్ అధిక సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు . ఆవిర్భావ దినోత్సవస ందర్భంగ పండ్లు , స్వీట్స్ పంపిణీ చేశారు .

## జీవీఎంసీ 63వ వార్డులో భాజపా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం :** విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం ముఖ్య అతిథిగా వర్రె లలితకార్యక్రమ అనంతరం సామాజిక సేవ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు మెరువ అనిల్ కుమార్, జీవీఎంసీ 63వ వార్డు చింతల్ లోవ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా బర్రె లలిత 62వ వార్డు అధ్యక్షులు ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భూత్ అధ్యక్షులు మేరువా అనిల్ కుమార్ పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పై కప్పుకి జెండా ఏర్పాటు చేసి సెల్ఫీలు తీయాలని సూచించారు మండల అధ్యక్షులు అనిల్ కుమార్ ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వర్రె లలితా బీజేపీ ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ ములకలపల్లి ప్రకాష్ మల్కాపురం మండల అధ్యక్షులు మేరువ అనిల్ కుమార్ బీజేపీ నాయకులు గుమిడి అప్పారావు 63 62 40 వార్డు అధ్యక్షులు రాజారావు వెంకట్రావు మేఘన బీజేపీ నాయకులు కుమార్ శ్రీను ప్రసాద్ యాలాజీ లక్ష్మి మహాలక్ష్మి అజయ్ పౌల్ చిన్న అధిక సంఖ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మే 20న అఖిలభారత సమ్మె జయప్రదం చేయండి

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు**

**విశాఖపట్నం :**
కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు మే 20న అఖిలభారత సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర జిల్లాల నాయకత్వ నిర్మాణ వర్క్ షాప్ స్టీల్ ప్లాంట్ సిఐటియు కార్యాలయంలో జరిగింది. ముందుగా సిఐటియు పూర్వ జాతీయ అధ్యక్షులు ఇ.బాలానందన్ శతజయంతి సభ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అదానీ,అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తుందని అన్నారు. కార్మిక హక్కులు కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేవిధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల త్యాగాలతో జాతి నిర్మించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమలు, రైల్వేలు, బ్యాంకులు, ఎల్.ఐ.సి, రక్షణ రంగం,




గనులు, ప్రకృతి వనరులు ఒక్కమాటలో చెప్పాలంటే దేశ ఆర్థిక సర్వస్వాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తున్నారు. భూములు, రహదారులు, పోర్టులు తదితర ప్రజల ఆస్తులన్నింటినీ పెట్టుబడిదారులకు కారుచౌకగా అప్పగిస్తున్నారని, జాతి సంపదను వ్యక్తుల పరం చేయడం ద్వారా దేశానికి, ప్రజలకు బిజెపి ద్రోహం చేస్తున్నదని అన్నారు. మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఫార్మా,రసాయన పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, కార్మికుల భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం తదితర స్కీ వర్కర్స్ కు కనీస వేతనాలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేసారు. ధరల పెరుగుదల, అవసరాలు దృష్టిలో పెట్టుకొని కార్మికుల కనీస వేతనం నెలకు రూ. 26,000లుగా నిర్ణయించి అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.10,000/- ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేసారు. రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో సిఐటియు విశాఖపట్నం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కెఎమ్.శ్రీనివాస్, ఆర్.కె.ఎస్.వి కుమార్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, మన్యం పార్వతీపురం జిల్లా అధ్యక్షులు డి.రమణారావు, విజయనగరం జిల్లా కార్యదర్శి టివిరమణ, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు, పాడేరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సి.హెచ్.పడాల, వి.ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మణి, జి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఆర్ ఎస్ వి కుమార్ ప్రధాన కార్యదర్శి

## ధర్మానికి ప్రతి రూపము శ్రీ రాముడు

**సింహాచలం లో శ్రీ రామ నవమి మహోత్సవాలు అన్న సమారాధన కి రూ 15 వేలు అందించిన గంట్ల**

**విశాఖపట్నం :** సింహాచలం అప్పన్న పాదాల చెంత వెలసి ఉన్న అడవి వరం గ్రామం లో శ్రీ రామ నవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవం గా నిర్వహించారు..కొండ దిగువన కోమటి వీధి లో ఉన్న పురాతన శ్రీ సీతా రామాలయం లో సీతా రాములు కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు.. సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు దంపతులు పాల్గొని సీతా రాములు ను దర్శించు కున్నారు. అలాగే చాకి రేవు కొండ వద్ద శ్రీ సీతా రాముల కల్యాణము లో స్వామి, అమ్మ వారిని శ్రీను బాబు దంపతులు దర్శించు కున్నారు..95 వార్డ్ గొల్లవిల్లివానిపాలెం లో శ్రీ సీతారాములను దర్శించుకున్నారు.. ఈ సందర్బంగా ఆయా ఆలయ కమిటీ లు గంట్ల శ్రీను బాబు దంపతులు ను సాదరము గా స్వాగతించి సత్కరించారు. అన్న దానము కు 15 వేలు విరాళము కోమటి వీధి లో అన్నసమారాధనకు రూ, 11 వేలు, చాకి రేవు కొండవద్ద మూడు వేలు,వేరే ప్రాంతం లో మరి కొంత మొత్తం విరాళాలు అందించారు..ధర్మానికి ప్రతి రూపము... శ్రీ రాముడు ధర్మమే గొప్పదని, ఏ గొప్ప గుణం గురించి చెప్పాలన్నా శ్రీరాముడినే ప్రతిరూపంగా చూపిస్తుంది మన భారతీయ సమాజం అని ఇచ్చిన మాటకు కట్టుబడి జనరంజక పాలన సాగించిన గొప్ప ప్రజాపాలకుడు శ్రీరాముడు అని గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు..హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం,



కష్టంలో కలిసి నడవాలన్నది సీతతత్వం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ధర్మ సంస్థాపన, లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకోర్చిన శ్రీ సీతారాములు ఎప్పటికి మనందరికీ ఆదర్శం అని అందరికీ ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని తెలియజేసారు.ఆదర్శ మూర్తుల చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ పర్వదినాన్ని, రాములవారి కళ్యాణాన్ని దేశవ్యాప్తంగా వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ధర్మం, సత్యం, ప్రేమ, సంతోషాలతో కూడిన జీవన విధానానికి

# రామాలయం వద్ద వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణం





**తూప్రాన్, ఏప్రిల్ 06,** తూప్రాన్ లోని రామాయాలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అత్యంత వైభవోపేతంగా కనుల పండువగా జరిగింది. భక్తజనం సీతారాముల కల్యాణాన్ని చూసి తరించారు. శ్రీరామనవమి సందర్భంగా రామాలయాన్ని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, భక్తులు శ్రీశ్రీ కోదండ రామస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తూప్రాన్ ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే రాములగడ్డపై స్వయంభువుగా వెలసిన రామాలయంలో రాములోరి కల్యాణ వేడుక ఆదివారం కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్య ధారణ చేశారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారని చెప్పారు. శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ ప్రాంతం వర్షాలతో శాష్యసామలంగా పంటలు పండాలని, పుష్కలంగా వర్షాలు పడాలని, రామాలయ దర్శనంతో కళ్యాణం వీక్షించిన ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి దంపతులు, తాజా మాజీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ దంపతులు, సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాసాయిపేట ఆవుల రాజిరెడ్డి, ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బర్గుపల్లి ప్రతాప్ రెడ్డి, ఐ.వి.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కోడిప్యాక నారాయణ గుప్త, ఆలయ కమిటీ అధ్యక్షుడు బజారు రవీందర్, రామునిగారి శ్రీశైలంగౌడ్, చక్రవర్తి, స్వర్గం వెంకట నారాయణ, బాధే వాసుదేవ్, రేపల్లె శంకర్, మాలే కుమార్ గుప్త, బోల్లు నాగులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్, నందాల యాదగిరి, బొంది సిద్ధిరాములుగౌడ్, సామల అశోక్ కుమార్, మామిండ్ల రవికాంత్, మధు, గడ్డం వెంకటేష్, దుర్గం నగేష్, విష్ణు, బాలరాజు, కంచరీ శ్రీహరి, మన్నె శ్రీనివాస్ రావు, మామిండ్ల అనిల్ కుమార్, మనోహరబాద్ మాజీ ఎంపిపి పురం రవి, కృష్ణారెడ్డి, తాటి విశ్వనాథ్, శ్యాం సుందర్ రెడ్డి, కమ్మరి శ్రీధర్, కుమ్మరి రఘుపతి, కుమ్మరి రమేష్, డాక్టర్ అప్సర్ భాయ్, బల్ రాంరెడ్డి, గరిగే నర్సింగ్ రావు, బాయికాది వెంకటేష్, చింతల దశరథ, బండమీద నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, అర్.నాగరాజు గౌడ్, నేత మహేందర్ రెడ్డి, తాడురీ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తూప్రాన్, ఏప్రిల్06**

తూప్రాన్, పడాల్ పల్లి లలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు భూమన్నగరి జానకిరామ్ గౌడ్ నేతృత్వంలో జెండా ఎగురవేసి, పార్టీ చరిత్ర మరియు విజయాలపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో జానకిరామ్ 1980లో ఆవిర్భవించి నప్పటి నుండి బిజెపి ప్రయాణాన్ని హైలైట్ చేశారు. జాతీయవాదం, అభివృద్ధి మరియు సుపరిపాలన పట్ల దాని నిబద్ధతను నొక్కి చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ సంస్థగా పార్టీని నడిపించిన నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. మరియు పార్టీ కార్యకర్తలు బిజెపి ఆదర్శాలకు అంకితభావంతో ఉండాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ ,బిజెపి సీనియర్ నాయకులు జమలుపూర్ నర్సోజి, నరసింహారెడ్డి, తాటివిట్టల్, రాష్ట్ర కౌన్సెలింగ్ సభ్యుడు సంఖ్యా యాదగిరి, వి రమేష్ గౌడ్, కె మధుగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు పోతరాజ్ నాగరాజ్, మధుసూధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతరాజు శరత్, సంపత్ గౌడ్, మహిళా మోర్చా ప్రెసిడెంట్ లక్ష్మి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మన్నా సాయి, బూత్ ప్రెసిడెంట్ వంగాలి నవీన్, రాము, వెంకట్ పాల్గొన్నారు. స్థానిక పార్టీ సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు ఉత్సాహభరితమైన మద్దతుదారులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఇది ఒక శక్తివంత మైనమరియు దేశభక్తి కార్యక్రమంగా మారింది.

# ఇంద్రపురి సీతారాముల కళ్యాణం.



## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ఏప్రిల్ 6** శ్రీ సీతారాముల కళ్యాణం మెదక్ పట్టణంలోని ఇంద్రపురి కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు 5వార్డు మాజీ కౌన్సిలర్ మామిడ్ల అంజనేయలు స్వాగతం పలికారు. దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.వీరి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్ ఆర్ కె శ్రీనివాస్ మెదక్ మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ మార్గం.ఆంజనేయులు,నాయకులు ఉన్నారు.

# శ్రీరాముని ఆశీస్సులతో. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.

**ఘనంగా కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహెూత్సవం పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దంపతులు నియోజక వర్గ ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు**

## ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ ఏప్రిల్ 6** శ్రీరాముని ఆశీస్సులతో... మెదక్ నియోజక వర్గ ప్రజలందరు సుఖస ంతోషాలతో ఉండాలని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకోని మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రోహిత్ సతీమణి శివాణి లు హాజరై పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూల మాల వేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా









ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మానికి, నీతికి, విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీరాముడని ఆయన కొనియాడారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ రాముడి లాగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశం అబ్బురపడేలా పాలన కొనసాగిస్తూ దశాబ్దాల సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇందుకు బీసీ కులగణన చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడమే నిదర్శనమన్నారు. ఆ జగదాబి రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయు రారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, సమి, రాగి అశోక్, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, హరిత, రమేశ్, స్వరూప, చంద్రబోస్, శివరామక్రిష్ణ, దేవుల, అరుణ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



జక్కన్నపేలో హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం**

హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలు నిర్వ హించారు. ఇక్కడ మొదటి సారిగా సీతారాముల కల్యాణం వైభ్యవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని శ్రీరామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఒడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... సీతారాముల విశిష్టతను కొనియాడారు. సీతారాముల పవిత్రబంధం భావిత రాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సీతారాముల ఆశీస్సులు ప్రజ లపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలాగే హవెళి ఘన పూర్ మండలం కొచ్చేరువు తండా,గాజులవాయి తండాలో శ్రీ పబ్బత్ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ఆం జనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీ రి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరెళ్ల. మల్లికార్జున్ గౌ డ్, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆంజనేయులు, కిషోర్, శ్రీనివాస్,మాజీ ఎంపిపి ఆంజనేయులు, జక్కన్నపేట మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్శ్రీనివాస్గౌడ్,నాయకులు మెడిశెట్టి శంకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను నాయక్,రంజిత్ నాయక్, లడ్డు నాయక్, గ్రామస్తులు తదితరులున్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా మెదక్ కోదండ రామాలయాన్ని దర్శించుకున్న



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు




నియోజక వర్గ ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఏప్రిల్ 6** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే కోదండ రామాలయంలో రాములోరి కల్యాణ వేడుక ఆదివారం మెదక్లో లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. . దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారని చెప్పారు.కోదండ రాముని ఆశీస్సులతో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కోదండ రాముని కోరుకున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బండ నరేందర్ సభ్యులు నందిని శ్రీనివాస్ బద్రీనాథ్ పురుషోత్తం దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు

# భక్తుల జయ జయ ద్వానాలు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణ మహెూత్సవం జిల్లా కేంద్రంలో శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా జరిగింది

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ ఏప్రిల్ 6** శ్రీ కోదండ రామాలయం ఆలయ పూజారి భాష్యం మధుసూదనాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు అభిజిత్ లగ్నంలో పేళ్లి తంతును సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.శ్రీరామనవమిని పురస్కరించుకొనీ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ యం.ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం పన్నెండు గంటలకు సీతా,రాములను పల్లకీలో తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో కళ్యాణం జరిపించారు.. సుమారు రెండు కుటల పాటు కల్యాణతంతు కొనసాగింది కళ్యాణాన్ని తిలకించి భక్తులు పులకించారు. శ్రీ కోదండ రామాలయంలో జరిగిన రాములోరి కల్యాణానికి భక్తులు పోటెత్తారు. పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలోని కల్యాణ మండపం భక్తులతో నిండిపోగా ఆవరణలో చలువ పందిళ్లు వేయ దంతో భక్తులు అక్కడే కూర్చుని కళ్యాణాన్ని తిలకించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు శ్రీరాముని యొక్క ఆశీస్సులు తెలంగాణ రాష్ట్రం పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కళ్యాణంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. శ్రీరాముని యొక్క గుణగణాలు అందరూ అలవర్చుకోవాలని కోరారు. విశ్వవసునామ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీరాముని మొక్కుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలని పగబట్టే విధంగా ఉండకూడదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.. ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ









కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఏం లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి జగపతి ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్, మాయ మల్లేశం,నాయకులు మెడిశెట్టి.శంకర్, సంఘ శ్రీకాంత్,

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం సరఫరా - నిరుపేదలకు వరంగ మారిన సన్న బియ్యం పథకం

**ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ చేసిన పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ మోయిన్ పాషా**



**వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఏప్రిల్ 6:** పూడూరు మండల్ పరిధిలో కేరవెల్లి గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూడూరు మండల్ కాంగ్రెస సీనియర్ నాయకుడు మహమ్మద్ మోహిని పాషా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం సన్న బియ్యాన్ని గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహమ్మద్ మోహిన్ పాషా మాట్లాడుతూ గత ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల అదనపు భారాన్ని భరించి ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం ఇచ్చే నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమైన కార్యక్రమంగా అభివర్ణించారు.పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది అణ గారిన బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన బిస్సి మైనార్టీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలని అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంకల్పం అన్నారు దరిద్రరేఖకు దిగువగా ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు సంబంధించిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నాడు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటం రామచంద్రయ్య ఎండి ఇబ్రహీం పటేల్ ఎండి మోహిన్ కరీం ఎండి కద్దుజమీల్ కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సీతారాముని కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న బిజెపి అసెంబ్లీ పరిగి ఇంచార్జ్ మారుతి కిరణ్



**వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఏప్రిల్ 6:** పూడూరు మండల పరిధిలో వివిధ గ్రామా ల లో ఈ రో జు జరుపుకుంటున్నటువంటి శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా పూడూరు మండలం దేవినేనిగూడెం గ్రామంలో నిర్వ హించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులు ఆయనకు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు మంచంపల్లి నరసింహులు, శ్రీనివాస్, దేవినేనిగూడెం గ్రామ బిజెపి యువ నాయకులు ప్రకాష్ బిజెపి నాయకులు అజయ్ గుప్తా ,సుదర్శన్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# భారత జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఏప్రిల్ 6:**పూడూరు మండల్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని కంకల్ గ్రామంలో ఈరోజు 278, 279, 280, 281 బూత్ అద్యక్షుల ఆధ్వర్యాన పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం దేశ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన భారత జనతా పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని అభివృద్ధి చెందిన మరియు శక్తివంతమైన భారత దేశ నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి రహితమైన సుపరిపాలన సాగిస్తున్నారని దేశంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు తెలంగాణలో హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ కంకల్ , పూడూరు మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య భూత్ అద్యక్షులు విఠల్ , శివకుమార్, నిఖిల్ , ప్రవీణ్ , అదేవిదంగా బిజెపి సీనియర్ నాయకులు శంకర్ ,అశోక్,రాజు చంద్రశేఖర్ ,బొట్టు శీను , వీరేష్ , నరసింహులు ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లాలో ఓ వ్యక్తి దారుణ హత్య

**గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేసిన దుండగలు**
**సొంత అల్లుడిపై అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబీకులు**





**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 6 పరిగి :** పొలం దగ్గర నిద్రిస్తున్న ఓ వ్యక్తిపై గొడ్డలితో దాడి ముఖం,మెడ పై నరికి దారుణంగా హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలం మైలారం గేటు సమీపంలో చోటుచేసుకుంది.ఖమ్మం నాచారం గ్రామనికి చెందిన బోయిని మొగులయ్య,వయసు 60 అనే వ్యక్తి శనివారం రాత్రి తన పొలం దగ్గర నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మెడ ముఖం నెత్తిపై విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి హత్య చేసిన దుండగులు,హత్యకు ఉపయోగించిన గొడ్డలిని సమీపంలోని ఓ నీటి గుంతలో గుర్తించిన స్థానికులు,ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అత్యకు సంబంధించిన కారణాలను కుటుంబ సభ్యులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**- అల్లుడు పై అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబీకులు**

దోమ మండలం మోత్కూరు గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్,కు మృతుడు మొగులయ్య కూతురిని ఇచ్చి వివాహం జరిపించగా గత కొన్ని రోజులగా మల్లేష్ తన భార్యతో తరచు గొడవపడేవారు.ఎన్నిసార్లు చెప్పినా మల్లేష్ తీరు మారకపోవడంతో తన కూతురిని గత కొన్ని రోజులుగా మల్లేష్ తో పంపించకుండా వారి దగ్గరే పెట్టుకోవడంతో నా భార్యను పంపించండి అంటూ పలుమార్లు మృతుడు మొగులయ్య,ను అడగగా మొగులయ్య,పంపియ్యకపోవడంతో ఇట్టి విషయాన్నీ మనసులో పెట్టుకున్న మల్లేష్, ఈ హత్యకు పాల్పడి ఉంటాడంటూ కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయగా మల్లేష్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవాలు

**వేడుకలకు హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**శంకరపట్నం/ ఏప్రిల్ 06**శ్రీరామనవమి సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు స్థానిక శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులు ఆయనకు అందజేశారు.అల్గునూర్ లో తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో డాక్టర్ సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.పొలంపల్లిలో తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.మానకొండూర్ లో మానకొండూర్ మండల కేంద్రం





లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. రామోజీపేటలో... ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తుల కోరిక మేరకు బోరింగు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం విశ్రాంతిభవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వం సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరాముని చరిత మనకు నిత్యం ఆదర్శం కావాలన్నారు. భక్తి, శ్రద్ధలతో జరిగే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంట్లో స్వాంతన, సంపద, శాంతి నిండాలని మనసారా కోరుకుంటున్నట్టు ఆయన అని తెలిపారు.ఈ వేడుకల్లో ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం సరఫరా - నిరుపేదలకు వరంగ మారిన సన్న బియ్యం పథకం

**పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన సల్ల బియ్యం పంపిణీ కార్యక్రమం**

**పూడూరు** మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం సన్న బియ్యాన్ని గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.లిఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభు త్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఆరోపిం చారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల అదనపు భారాన్ని భరించి ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం ఇచ్చే నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమైన కార్యక్రమంగా అభివర్ణించారు. పేదల ఆహార





భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది అణ గారిన బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన బిస్సి మైనార్టీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలని అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంకల్పం అన్నారు దరిద్రరేఖకు దిగువగా ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు సంబంధించిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు అనంతరం అదే గ్రామంలో గణపురపు మొగులయ్య % జంగయ్య అనే వ్యక్తి ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన భోజనాన్ని అందరితో కలిసి భోజనం చేయడం జరిగింది అనంతరం ఆయన సన్న బియ్యంతో వండిన వంట చాలా బాగుంటుంది అందుకని అందరూ ఈ సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల పేద రైతులు చాలా సంతోష పడుతున్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూ రూరు మండల సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ పూడూరు మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది..

# జిల్లావ్యాప్తంగా కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్త'జనం**
**ముజాహిద్ పూర్ గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 6 :** జిల్లావ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవో పేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజం త్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.జిల్లాలోని పరిగి తాండూర్ కొడంగల్ వికారాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు.అనంతరం నిర్వహించి న అన్నదానం



లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.అలాగే,జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో

**- ముజాహిద్ పూర్ గ్రామంలో**

కుల్కచర్ల : మండలంలోని ముజాహిద్ పూర్, శ్రీ పంబండ రామలింగేశ్వర దేవాలయంతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతారామ కల్యాణోత్సవాన్ని భాజాభజంత్రీలు,డప్పు చప్పుల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో వివిధ జంటలతో సామూహిక యజ్ఞం,ఊయాల,పల్లకిలో ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు భక్తులు భార్య పాల్గొని స్వామివారి కల్యాణ



మహోత్సవాన్ని వీక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

**- పరిగి లో**

పరిగి : మండలంలోని మాదారం,మల్కాపూర్,వివిధ,గ్రామలలో ఆలయాల్లో ఆదివారం శ్రీరామనవమిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.సీతారాములకు పట్టు వస్త్రాల సమర్పించారు.వేద పండితుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు. ఇట్టి సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆయా గ్రామాల ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా సీతారాముల కళ్యాణోత్సవం..

**జైశ్రీరామ్ నామస్మరణతో మారుబోగిన కళ్యాణోత్సవ ప్రాంగణం.**



**కోదాడ:** పట్టణంలో ప్రధాన దేవాలయ మైనటువంటి కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణం ప్రాంగణం నందు సీతారాముల కళ్యాణోత్సవం కను ల పండువగ నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దినఉత్సవ విగ్రహాల ను ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్,సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు స్వామివారి కళ్యాణోత్సవం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ శ్రీరాముడి నినాదాలతో కళ్యాణ ప్రాంగణం మారు మోగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పానకం, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# పట్టపగలే ఓ మహిళ మెడలో నుంచి బంగారం గొలుసు చోరీ

**మహిళా ఆరోగ్య పరిస్థితి విషమం**
**కుల్కచర్ల మండలంలొ ఘటన**





**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 6 పరిగి :** పట్టపగలు ఓ మహిళ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చేరబడి మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దుండగులు ఈ ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన ఎంకంటి నరసమ్మ,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కుటుంబ సభ్యులందరూ సీతారాముల కళ్యాణ మహోస్తానికి వెళ్లడంతో నరసమ్మ ఒక్కతే ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుండగా ఇదంతా గమనించిన దుండగలు ఒక్కసారి ఇంట్లోకి చొరబడి మహిళా పై దాడి చేసి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లడం జరిగింది.బంగారు గొలుసు తెంపే ప్రయత్నంలో మహిళ మెడకు తీవ్ర రక్త గాయాల కావడంతో బాధితురాలు బోరున విలపించడంతో గమనించిన స్థానికులు వెంటనే కుల్కచర్ల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు అనంతరం ఆదిత్రాలను నరసమ్మను చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వికారాబాద్ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. పట్టపగలు ఈ ఘటన చోటు చేసుకోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

# సన్‌రైజర్స్ వర్సెస్ గుజరాత్.. ప్లేయింగ్ 11 అదిరిందిగా..



ఐపీఎల్ కప్పు పోటీలో ఉండాలంటే ఇకపై ఆడే ప్రతి మ్యాచ్‌లో నెగ్గాల్సిన పరిస్థితిలో ఉంది సన్‌రైజర్స్. ఇలాంటి తరుణంలో విన్నింగ్ మూమెంటమ్‌తో ఉన్న గుజరాత్ టైటాన్స్‌తో ఇవాళ పోరుకు సిద్ధమవుతోంది కమిన్స్ సేన. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు ఎలాంటి ప్లేయింగ్ 11తో బరిలోకి దిగుతున్నాయో ఇప్పుడు చూద్దాం..ఐపీఎల్ తాజా సీజన్‌ను గ్రాండ్ విక్టరీతో స్టార్ట్ చేసింది సన్‌రైజర్స్ హైదరాబాద్. మంచి విజయంతో అభిమానుల్లో ట్రోఫీపై ఆశలు రేపింది. ఈసారి 300 కొట్టేస్తామంటూ ఊరించింది. కానీ రెండో మ్యాచ్ నుంచే టీమ్ డీలాపడిపోయింది. వరుసగా హ్యాట్రిక్ ఓటములతో ఫ్యాన్స్ ఆశలు నీరుగారేలా చేసేసింది. 300 ముచ్చట దేవుడెరుగు.. ముందు గెలవండి అనే స్థితికి వచ్చేసింది ఎస్‌ఆర్‌హెచ్. ఇవాళ గుజరాత్ టైటాన్స్‌తో జరిగే పోరులో గనుక ఓడితే ప్లేఆఫ్స్ ఆశలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో సండే ఫైట్‌లో సన్‌రైజర్స్ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుంది.. ప్రత్యర్థి జీటీ తుదిజట్టు ఎలా ఉండనుందో కూడా చూద్దాం..

ఇద్దరిలో ఒక్కరికే చాన్స్వరుస ఓటములు ఎదురువతున్నా సన్‌రైజర్స్ టీమ్ మేనేజ్‌మెంట్ ప్లేయర్లపై భరోసా ఉంచుతోంది. లాస్ట్ మ్యాచ్‌లో ఆడిన టీమ్‌ను తిరిగి దింపుతోందని.. వాళ్లతోనే రచ్చ చేయాలని చూస్తోందని తెలుస్తోంది. అదే నిజమైతే.. హెడ్, అభిషేక్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తారు. ఇషాన్, నితీష్ రెడ్డి, క్లాసెన్ మిడిలార్డర్ బాధ్యతలు చూసుకుంటారు. కమిందు మెండిస్, అనికేత్ వర్మ ఫినిషింగ్ రోల్ తీసుకుంటారు. కెప్టెన్ కమిన్స్, హర్షల్, షమి, సిమర్జీత్ పేస్ రెస్పాన్సిబిలిటీస్ పంచుకుంటారు. స్పిన్నర్ రోల్ కమిందుదే. ఇంకో స్పిన్నర్ కావాలనుకుంటే సిమర్జీత్ బదులు జీషాన్‌ను తీసుకోవచ్చు.వాళ్ల మీదే భారంగుజ రాత్ టీమ్ కూడా ప్లేయింగ్ 11లో పెద్దగా మార్పులు చేయలని భావించడం లేదట. సాయి సుదర్శన్, గిల్ ఓపెనర్లుగా వస్తారు. బట్లర్ రూథర్ ఫోర్డ్, షారుక్ ఖాన్ మిడిలార్డర్ బాధ్యతలు తీసుకుంటారు. గిల్, సుదర్శన్, బట్లర్ మీదే టీమ్ గంపెడాశలు పెట్టుకుంది. ఇక, తెవాటియా, రషీద్ ఖాన్ ఫినిషర్లుగా వ్యవహరిస్తారు. సాయి కిషోర్ ప్రధాన స్పిన్నర్‌గా ఆడటం ఖాయం. ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ, సిరాజ్ పేస్ బాధ్యలు పంచుకోవడం పక్కా.ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిక్ క్లాసెన్, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), హర్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్, సిమర్జీత్ సింగ్/జీషన్ అన్సారీఇంపాక్ట్ ప్లేయర్: ఆడమ్ జంపాగుజరాత్ (అంచనా)సాయి సుదర్శన్, శుబ్‌మన్ గిల్ (సారథి), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), షెర్ఫేర్ రూథర్‌ఫోర్డ్, షారుఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ.

# పేస్ పిచ్చోడు వస్తున్నాడు.. బ్యాటర్లూ బ్యాగులు సర్దుకోండి

ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రయాణం సాఫీగా సాగడం లేదు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ వంటి స్టార్లతో నిండిన జట్టుకు ఈ సీజన్‌లో సరైన స్టార్ట్ దొరకలేదు. ఇప్పటిదాకా ఆడిన 4 మ్యాచుల్లో కేవలం ఒకే విజయం సాధించింది పాండ్యా సేన. కోల్‌కతా నైట్ రైడర్స్ మీద నెగ్గిన ఎంఐ.. తర్వాతి మ్యాచ్‌లో లక్నో చేతుల్లో ఓడింది. ఆర్సీబీతో మండే ఫైట్‌లో తలపడేందుకు సిద్ధమవుతోంది ముంబై. పడుతూ లేస్తూ పోతున్న ఆ టీమ్‌లో జోష్ నింపేందుకు పేస్ పిచ్చోడు వచ్చేస్తున్నాడు. అతడు గనుక చెలరేగితే బ్యాటర్లు తమ బ్యాగులు సర్దుకోవాల్సిందే. మరి.. ఎవరా స్పీడ్‌స్టర్ అనేది ఇప్పుడు చూద్దాం..ఆ మ్యాచ్‌తో బరిలోకి..ముంబై ఇండియన్స్ ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వచ్చేశాడు. ఐపీఎల్-2025లో తొలి మ్యాచ్ ఆడేందుకు పేసుగుర్రం రెడీ అవుతున్నాడు. ఎంఐ ఫ్రాంచైజీ ఓ పోస్ట్ ద్వారా బుమ్రా రాక గురించి తెలిపింది. బ్యాట్లతో తయారు చేసిన కుర్చీపై బుమ్రా కూర్చున్న ఫొటోను పోస్ట్ చేసింది. అతడ్ని రారాజుగా చూపిస్తూ.. గర్జించడానికి సింహం సిద్ధమవుతోందంటూ ఆ పోస్ట్‌కు క్యాప్షన్ రాసుకొచ్చింది. కాగా, వెన్ను గాయంతో కొన్నాళ్లుగా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉంటూ కోలుకున్నాడు బుమ్రా. ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవడంతో తాజాగా ముంబై శిబిరంలో జాయిన్ అయ్యాడతను. ఆర్సీబీతో ఏప్రిల్ 7వ తేదీన జరిగే మ్యాచ్‌లో అతడు ఆడనున్నాడని తెలుస్తోంది. బుమ్రా తుదిజట్టులోకి వస్తే ఎవర్ని బెంచ్ మీద కూర్చోబెడతారో చూడాలి.



# ఈ వారం మార్కెట్లు దబిడి దిబిడేనా




భారత స్టాక్ మార్కెట్లు రేపటి వారం అత్యంత ఒడిదుడుకులతో ఉండే అవకాశం కనిపిస్తోంది.

అమెరికా తెచ్చిన పూర్తి స్థాయి వాణిజ్య యుద్ధం.. ప్రపంచ వాణిజ్యాన్ని, తద్వారా ఆయా దేశాల ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తుందని, దీనికి తోడు అమెరికా ఆర్థిక మాంద్య భయాలతో పెట్టుబడిదారులు భయపడుతున్నారని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే, వచ్చే వారం వడ్డీ రేటు నిర్ణయం వెలువడుతుండటం, ఈ వారంలో భారతదేశ పారిశ్రామిక, ఉత్పత్తి డేటా కూడా విడుదల కానుంది. అటు, అమెరికా ద్రవ్యోల్బణ డేటా వస్తుండటం వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిర పోకడలను ఎదుర్కోవచ్చని ట్రేడ్ పండితులు లెక్కలు కడుతున్నారు. అమెరికా సుంకాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణంపై విస్తృత ప్రభావాలను పెట్టుబడిదారులు అంచనా వేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు.మరోవైపు, చైనా యొక్క మార్చి నెల కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా గురువారం విడుదల కానుంది. యూకే డేటా శుక్రవారం విడుదల కానుంది. ఇక, ఏప్రిల్ 10న ఫలితాలతో ఇన్ కం సీజన్ ప్రారంభమవుతుంది. ఈ వారం అమెరికా, భారతదేశం నుండి వెలువడే మార్చి డేటాపై కూడా పెట్టుబడిదారులు దృష్టి సారిస్తారని చెబుతున్నారు.దీనికి తోడు ఈ వారం విదేశీ పెట్టుబడిదారుల వాణిజ్య కార్యకలాపాలు, రూపాయి-డాలర్ ధోరణి, క్రూడ్ ఆయిల్ ధరలను మార్కెట్లు ఆసక్తిగా పరిశీలిస్తాయని నిపుణులు తెలిపారు.

ఈక్విటీ బెంచ్ మార్క్‌లు శుక్రవారం సర్వత్రా అమ్మకాల కారణంగా క్షీణించిన సంగతి తెలిసిందే. ఇక, వచ్చే వారం భారత మార్కెట్లు 4రోజులే పనిచేస్తాయి. ఈక్విటీ మార్కెట్లు గురువారం "శ్రీ మహావీర్ జయంతి" పండుగ సందర్భంగా సెలవు.

# పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. రోజు రోజుకు తగ్గుతున్న బంగారం ధరలు

బంగారం అంటే ఇష్టపడని ఆడవాళ్లు ఎవరుంటారు చెప్పండి. ఎన్ని లక్షలు పెట్టి బంగారం కొన్నా కూడా.. 'ఒకటి తక్కువైంది' అని అంటారే కానీ, ఇక చాలు అని ఎవ్వరూ అనరు. అందుకే దేశంలో బంగారానికి డిమాండ్ పీక్స్‌లో ఉంటోంది. గత ఆరు నెలల్లో బంగారం ధర దాదాపు 15 వేల రూపాయల వరకు పెరిగింది. పసిడి ప్రియులకు ఊహించని షాక్ ఇచ్చింది. 63 వేల నుంచి 90 వేల దగ్గరకు వచ్చింది. బంగారం కొనాలంటేనే భయపడేలా చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. మొన్నటి నుంచి తగ్గుతూ వస్తున్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర భారీగా తగ్గింది.22 క్యారెట్ల బంగారం.. గ్రాము ధర నిన్న 8,310 రూపాయలు ఉండగా.. పది గ్రాముల ధర 83100 రూపాయలు ఉండింది. ఇక, 24 క్యారెట్ల బంగారం ధర విషయానికి వస్తే.. గ్రాము 9,066 రూపాయలు ఉండగా.. పది గ్రాముల ధర 90,660 ఉండింది. ఇక్కడ గుడ్ న్యూస్ ఏంటంటే.. నిన్నటికంటే ఈ రోజు బంగారం ధరలు పెరగలేదు.. తగ్గలేదు. నిన్నటి లాగే 22 గ్రాముల బంగారం ధర .. గ్రాము 8,310 రూపాయలు




ఉంది. 24 క్యారెట్ల బంగారం కూడా గ్రాము 9,066 రూపాయలు గానే ఉంది.ఇక, సిల్వర్ విషయానికి వస్తే.. గ్రాము సిల్వర్ ధర 103 రూపాయలు ఉంది. కేజీ సిల్వర్ ధర 1,03,000 రూపాయలు ఉంది. సిల్వర్ కూడా ఏప్రిల్ 4వ తేదీతో పోల్చుకుంటే నిన్న, ఈ రోజు ధరలు బాగా తగ్గాయి. మొన్న పది గ్రాముల వెండి ధర 1,080 రూపాయలు ఉండింది. ఈ రోజు ధర చూస్తే.. 10 గ్రాములు 1,030 రూపాయలు ఉంది. బంగారం కానీ, సిల్వర్ కానీ కొనాలనుకునే వారు ఇప్పుడే కొనేస్తే చాలా మంచిది. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# నేను ఐపీఎల్ ఆడాలా, వద్దా అని నిర్ణయించేది నేను కాదు.. క్లారిటీ ఇచ్చిన ధోనీ



అంతర్జాతీయ క్రికెట్‌కు చాలా సులభంగానే వీడ్కోలు పలికేసిన ధోనీ ఐపీఎల్‌కు మాత్రం అంత త్వరగా దూరం కాలేకపోతున్నాడు. వయసు 43 దాటేసినా, ఆరోగ్యం సహకరించకపోయినా ఐపీఎల్ ఆడేందుకే మొగ్గు చూపుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం మరోసారి ధోనీ రిటైర్మెంట్ గురించి వార్తలు పుట్టుకొచ్చాయి.ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్‌కు సంబంధించిన వార్తలు ఎప్పటికప్పుడు పుట్టుకొస్తూనే ఉంటాయి. ధోనీ ఎన్నిసార్లు క్లారిటీ ఇచ్చినా ఆ వార్తలకు మాత్రం ఫుల్‌స్టాప్ ఉండదు. అంతర్జాతీయ క్రికెట్‌కు చాలా సులభంగానే వీడ్కోలు పలికేసిన ధోనీ ఐపీఎల్ (%ఖూా% 2025)కు మాత్రం అంత త్వరగా దూరం కాలేకపోతున్నాడు. వయసు 43 దాటేసినా, ఆరోగ్యం సహకరించకపోయినా ఐపీఎల్ ఆడేందుకే మొగ్గు చూపుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం మరోసారి ధోనీ రిటైర్మెంట్ గురించి వార్తలు పుట్టుకొచ్చాయి.శనివారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులు హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. ధోనీకి అది చివరి మ్యాచ్ కావడంతోనే అతడి తల్లిదండ్రులు నేరుగా స్టేడియంకు వచ్చారని వార్తలు మొదలయ్యాయి. అయితే ధోనీ తన రిటైర్మెంట్ గురించి ఎలాంటి ప్రకటనా చేయలేదు. తాజాగా మీడియా ముందుకు వచ్చిన ధోనీ ఈ సీజన్ మొత్తం పూర్తయ్యే వరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని స్పష్టం చేశాడు.లినేను ఐపీఎల్ ఆడాలా, వద్దా అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. నాకు ఇప్పుడు 43 ఏళ్లు. జులై నెలలో 44వ సంవత్సరంలోకి అడుగు పెడతా. ఈ ఐపీఎల్ పూర్తిగా ఆడతా. వచ్చే ఐపీఎల్ గురించి నిర్ణయించుకునేందుకు నాకు 10 నెలల సమయం ఉంది. ఆ సీజన్ ప్రారంభానికి ముందు నా శరీరం సహకరిస్తోందనిపిస్తే ఆడతా. ఇక చాలు అనిపించే వరకు ఆడుతూనే ఉంటా. ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను అని ధోనీ స్పష్టం చేశాడు.

# కాటేరమ్మ కొడుకులకు ఒక్కటే దారి.. రణమా.. శరణమా



సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఈ ఐపీఎల్ సీజన్ మొదలవడానికి ముందు ప్రత్యర్థులంతా భయపడిన జట్టు. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటింగ్ లైనప్ చూసి అపోజిషన్ టీమ్స్ వణికిపోయాయి. మొత్తం కాటేరమ్మ కొడుకులను తలచుకొని భయంతో వెనకడుగు వేశాయి. కానీ ఒక్కో మ్యాచ్ జరిగే కొద్దీ ఆ ఫియర్ పోతోంది. హ్యాట్రిక్ ఓటములతో రేసులో వెనుకబడింది కమిన్స్ సేన. కమ్‌బ్యాక్ కోసం అటు ప్లేయర్లతో పాటు ఇటు అభిమానులూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఇవాళ గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌ను వాడుకోవాలని భావిస్తున్నారు. అయితే సన్‌రైజర్స్ ఫేట్ మారాలంటే ఒకే దారి ఉంది. అది రణమా.. శరణమా.. అనేది డిసైడ్ చేస్తుంది. ఆ రూట్ ఏంటనేది ఇప్పుడు చూద్దాం..వాళ్ల చేతుల్లోనే..బ్యాటింగ్ రాక్షసులతో నిండిన సన్‌రైజర్స్‌కు బౌలింగ్ పెద్ద హెడెక్‌గా మారింది. బ్యాటర్లలో ఇద్దరు, ముగ్గురైనా క్లిక్ అవుతున్నారు. కానీ బౌలింగ్ యూనిట్‌లో ఒక్కరూ రాణించడం లేదు. కెప్టెన్ కమిన్స్ దగ్గర నుంచి షమి, సిమర్జీత్, హర్షల్ పటేల్ వరకు అంతా దారుణంగా విఫలమవుతున్నారు. అవసరమైనప్పుడు బ్రేక్‌త్రూలు అందించలేకపోతున్నారు. ధారాళంగా పరుగులు ఇచ్చుకుంటున్నారు. బౌలింగ్‌లో భారీగా రన్స్ లీక్ చేయడం వల్ల బ్యాటర్ల మీద ఒత్తిడి పెరుగుతోంది. కాబట్టి బౌలర్లు మారాల్సిందే. ఎఫెక్టివ్‌గా బౌలింగ్ చేయాల్సిందేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి బంతిని, ప్రతి పరుగును కీలకంగా తీసుకోవాలనే సూచనలు వస్తున్నాయి. అపోజిషన్ బ్యాటర్లకు తగ్గట్లు స్కెచ్‌లు వేసుకొని పని పట్టాలని.. అప్పుడే టీమ్ విజయాల బాట పడుతుందని ఎక్స్‌పర్ట్స్ సజెషన్స్ ఇస్తున్నారు. బౌలింగ్ మెరుగుపడితే బ్యాటర్లు మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తారని.. కాబట్టి శరణం వరకు పరిస్థితి రావొద్దంటే, బౌలర్లు భీకరంగా యుద్ధం చేయాల్సిందేనని చెబుతున్నారు.

# రోహిత్‌తో అనుబంధం.. మనసు విప్పి మాట్లాడిన విరాట్ కోహ్లీ



విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ భారత క్రికెట్‌లో దిగ్గజాలు. దాదాపు ఒకేసారి కెరీర్ ప్రారంభించిన వీరిద్దరూ ఎన్నో ఏళ్లుగా టీమిండియాకు కీలక ఆటగాళ్లుగా నిలబడుతున్నారు. ఎన్నో టోర్నీలు గెలిపించారు. వీరిద్దరూ మంచి స్నేహితులని ఒకసారి, వీరిద్దరి మధ్య విభేదాలున్నాయని మరోసారి వార్తలు వస్తుంటాయి. ఇటీవలి కాలంలో వీరిద్దరూ కలిసి టీ-20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలను భారత్‌కు అందించారు. ఆ సమయంలో వీరి మధ్య స్నేహం గురించి ఎన్నో వార్తలు వచ్చాయి.ఐపీఎల్ భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఈ స్టార్ ఆటగాళ్లిద్దరూ ఐపీఎల్‌లో వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సోమవారం ముంబైతో జరగబోయే మ్యాచ్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ మీడియా ముందుకు వచ్చాడు. రోహిత్‌తో అనుబంధం గురించి మీడియా అడిగిన ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పాడు. ఎన్నో ఏళ్లుగా ఒక వ్యక్తికి కలిసి సాగుతున్నప్పుడు ఇద్దరి మధ్య అంతా సహజంగానే ఉంటుందని తాను భావిస్తున్నాని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు. గేమ్ గురించి మేం ఎంతో చర్చించుకుంటాం. ఒకరి నుంచి మరొకరు నేర్చుకుంటాం. కెరీర్ ఆరంభంలో ఇద్దరికీ ఒకే రకమైన సందేహాలు, ప్రశ్నలు ఉండేవి. మా కెరీర్లో ఎన్నో జరిగాయి. కెప్టెన్సీ విషయంలో ఇద్దరం కలిసి పని చేశాం. ఒకరిని మరొకరం నమ్మాం. ఆలోచనలు పంచుకున్నాం. కలిసి ఆడడాన్ని ఎంతగానో ఎంజాయ్ చేశాం. ఆ జ్ఞాపకాలను నేను ఎప్పటికీ మర్చిపోలేను లిఅని కోహ్లీ తెలిపాడు.

# సండే డబుల్ ధమాకా ఎందుకు లేదు.. ఈ రోజు ఒక్క మ్యాచ్ మాత్రమే ఉందేంటి



ఉత్కంఠ కలిగించే మ్యాచ్‌లు, అంచనాలకు అందని విధంగా సాగే టీ-20 ఫార్మాట్ క్రికెట్ ఫ్యాన్స్‌కు మంచి కిక్ ఇస్తోంది. ఈ కిక్‌ను వీకెండ్‌లో మరింత పెంచేందుకు ఐపీఎల్ నిర్వాహకులు శని, ఆదివారాల్లో రెండేసి మ్యాచ్‌లను ఏర్పాటు చేస్తుంటారు.

ప్రస్తుతం ఐపీఎల్ ఫీవర్ దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఉత్కంఠ కలిగించే మ్యాచ్‌లు, అంచనాలకు అందని విధంగా సాగే టీ-20 ఫార్మాట్ క్రికెట్ ఫ్యాన్స్‌కు మంచి కిక్ ఇస్తోంది. ఈ కిక్‌ను వీకెండ్‌లో మరింత పెంచేందుకు ఐపీఎల్ నిర్వాహకులు శని, ఆదివారాల్లో రెండేసి మ్యాచ్‌లను ఏర్పాటు చేస్తుంటారు. శనివారం రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తారక్ తో డాన్స్.. హృతిక్ అంత మాట అన్నాడేంటి..

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ టాలీవుడ్ స్టార్ తారక్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఇష్టమైన కోస్టార్ ఎన్టీఆర్ అని అన్నారు. వీరిద్దరి కాంబోలో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న చిత్రం 'వార్ 2'. యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో హృతిక్ ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయింది.త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ అన్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు బాలీవుడ్ చెబుతోంది.






## నిర్మాత మాటల్ని తప్పుపడుతున్న నెటిజన్స్



బాలీవుడ్‌లో కథానాయిక శ్రద్ధాకపూర్ ఇటీవల 'స్త్రీ 2'తో హిట్ అందుకున్నారు. ఈ సినిమాలో ఆమెను కథానాయికగా ఎంచుకోవడంపై దర్శకుడు అమర్ కౌశిక్ స్పందించారు. 'స్త్రీ' సినిమా ప్లాన్ చేశాక కథానాయికగా ఎవరిని తీసుకుంటే బాగుంటుందా? అని మేము ఎంతగానో ఆలోచించాం. అలాంటి సమయంలో శ్రద్ధా కపూర్ పేరును ప్రతిపాదించారు నిర్మాత దినేశ్ విజయ్. కాబట్టి ఆ క్రెడిట్ పూర్తిగా ఆయనకే దక్కుతుంది. ఆ పాత్ర కోసం ఆమెను ఎంచుకోవడానికి గల కారణాన్ని కూడా నాతో చెప్పారు.ఓసారి శ్రద్ధాకపూర్, దినేశ్ ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారు. చాలా సేపు సరదాగా మాట్లాడుకున్నారట. ఆమె అచ్చం దెయ్యంలా నవ్వుతుందని.. అందువల్ల ఈ పాత్రకు తను అయితే పూర్తి న్యాయం చేయగలదని ఆయన నాతో చెప్పారు" అని అమర్ కౌశిక్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత తీరును శ్రద్ధా కపూర్ అభిమానులు తప్పుపడుతున్నారు. ఆమెను హీరోయిన్‌గా పెట్టి మీరు డబ్బులు సంపాదించుకుని ఈ విధంగా చేస్తున్నారు.

## రామ్ చరణ్ "పెద్ది"కి కౌంటరిచ్చిన అల్లు అర్జున్..ఇది సార్ అల్లు బ్రాండ్

గత కొద్ది కాలంగా మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీల మధ్య కోల్డ్ వార్ సాగుతున్న సంగతి తెలిసిందే. పైకి అంతా బాగానే కనిపించినప్పటికీ లోలోపల మాత్రం అంతర్యుద్ధం సాగుతోంది. తెలియకుండానే ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ నటించిన 'పుష్ప-2' సినిమాను మెగా హీరోల ఫ్యాన్స్ టార్గెట్ చేశారు. ఈ సినిమా ఎలా హిట్ అవుతుందో చూస్తామంటూ మెగా అభిమానులు సవాల్ విసురుతున్నారు. వారికి ధీటుగానే అల్లు అర్జున్ అభిమానులు కౌంటరిచ్చారు.అదే సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే బాక్సాఫీస్ వద్ద 'గేమ్ ఛేంజర్'సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇంకా చెప్పాలంటే రామ్ చరణ్ కెరీర్‌లోనే 'గేమ్ ఛేంజర్' సినిమా డిజాస్టర్‌గా నిలిచింది.
దీంతో మెగా అభిమానులపై అల్లు అభిమానులు పైచేయి సాధించినట్టు అయింది. ఈక్రమంలోనే రామ్ చరణ్ తాజాగా నటిస్తోన్న చిత్రం "పెద్ది".ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్నఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.శ్రీరామనవమి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ షాట్ పేరిట గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.టీజర్ మొత్తం గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది.



దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. చేస్తున్నారు.

# బెటర్ అవుట్‌పుట్ కోసం అవన్నీ సహజంగా జరుగుతాయి

సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ రూపొందించిన చిత్రం 'జాక్' వైష్ణవి చైతన్య కథానాయిక. ఇందులో హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డేను అనుకున్నట్లు వస్తోన్న వార్తలపై తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధూ జొన్నలగడ్డ స్పందించారు. ఆ వార్తలో నిజం లేదని స్పష్టం చేశారు. పూజాహెగ్డేను తీసుకోవాలనే ఆలోచన ఏమాత్రం లేదని చెప్పారు. తొలుత వైష్ణవి చైతన్య పేరేనని చెప్పారు. అంతే కాదు మరో విషయం గురించి కూడా క్లారిటీ ఇచ్చారు సిద్ధూ. దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, సిద్ధూల మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయన్న వార్తలపై కూడా మాట్లాడారు. సినిమాల విషయంలో అలాంటివి సహజం అన్నారు."మా ఇద్దరి మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తిన మాట వాస్తవమే. మేము సినిమా కోసమే కొట్టుకున్నాం. తీవ్రంగా చర్చించుకున్నాం. సినిమా అన్నాక ఇలాంటివి సహజం. అంతేకానీ, మేము ఏమాత్రం వ్యక్తిగత కారణాల వల్ల తిట్టుకోలేదు. సోషల్‌మీడియాలో పెట్టే ఒక చిన్న పోస్ట్ విషయంలోనే స్నేహితులు మ?ధ్య అభిప్రాయ బేధాలు వస్తుంటాయి. అలాంటిది రెండున్నర గంటల సినిమా



చేస్తున్నప్పుడు ఇలాంటివి ఉండటంలో తప్పు లేదు" అని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. అనంతరం ఆయన 'టిలు స్క్వేర్' గురించి మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే, ఆ సమయానికి నాకు 'టిలు స్క్వేర్' చేయడం ఏమాత్రం ఇష్టం లేదు. ఎందుకంటే, 'డీజే టిల్లు' చేయడానికి నా వద్ద ఒక కథ ఉంది. ఆ ధైర్యంతోనే సినిమా చేశా. కానీ సీక్వెల్‌కు వచ్చేసరికి నా వద్ద కథ లేదు. కరోనా కారణంగా పార్ట్ 1కు రావాల్సిన గుర్తింపు ఒకింత తగ్గిందనే భావన మాత్రం మా టీమ్‌లో ఉండిపోయింది.
కాబట్టి, మరోసారి ఇదే తరహా కథ చేసి ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుందామని నిర్ణయించుకుని సుమారు రెండేళ్లపాటు కష్టపడి సీక్వెల్ చేశాం. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డబ్బులు బాగానే కలెక్ట్ చేసింది. డబ్బు కోసమే సినిమాలు చేయాలనుకుంటే టిల్లు తర్వాత నాకు ఎన్నో ఆఫర్స్ వచ్చాయి. వాటికి అంగీకారం తెలిపితే నాకు పెద్ద మొత్తంలో డబ్బు అందేది. కానీ, నా ఫోకస్ మొత్తం ఇండస్ట్రీలో ఎక్కువ కాలం కొనసాగాలనే దానిపైనే ఉంది. అందుకే రెండేళ్లు శ్రమించి సినిమా చేశాం" అని అన్నారు.

# ఎప్పటికైనా అలాంటి పాత్ర చేయాలంటున్న తెలుగు హీరోయిన్ 'వైష్ణవి చైతన్య'..

వైష్ణవి చైతన్య.. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత వెబ్ సిరీస్ లతో పాపులర్ అయింది. షార్ట్ ఫిలిమ్స్ సమయంలోనే తన నటనకి, అందానికి అంతా ఫిదా అయ్యారు. సిరీస్ లు చేస్తున్న సమయంలోనే క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అవకాశాలు రావడం తో సినిమాల్లో నటించడం మొదలుపెట్టింది. అల్లు అర్జున్, నాని, అజిత్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో వైష్ణవి చైతన్య నటించి మెప్పించింది. ఇక సాయి రాజేష్ దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ హీరోగా వచ్చిన 'బేబీ' సినిమాలో హీరోయిన్ గా నటించి ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది ఈ తెలుగు అమ్మాయి.మొదటి సినిమాలోనే ఇంటిమేట్ సీన్ లో సైతం నటించి యువతను మెప్పించింది. ఆమె నటనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ప్రశంసలు కురిపించారు. ఆ సమయంలోనే తెలుగమ్మాయిలను ఇండస్ట్రీకి రావాలని తెలిపారు. ప్రస్తుతం 'బొమ్మరిల్లు' భాస్కర్, సిద్ధూ జొన్నలగడ్డ కాంబినేషన్లో రాబోతున్న 'జాక్' మూవీలో నటిస్తుంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తెలుగు అమ్మాయిలు చిత్ర






పరిశ్రమలోకి రావడం గురించి వైష్ణవి చైతన్య చేసిన కామెంట్స్ సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.
వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావు అనే ప్రచారం ఎందుకు వచ్చిందో తెలియదన్నారు. కానీ ఈ ప్రచారం వల్లే చాలామంది అమ్మాయిలు ఇండస్ట్రీకి రావడానికి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నమే చేయకుండా అవకాశాలు రావడం లేదంటే అది ఎంతవరకు కరెక్ట్.. ఓపికతో ప్రయత్నిస్తేనే కదా అవకాశాలు వస్తాయో లేదో తెలిసేదని చెప్పుకొచ్చారు. అందుకు ఉదాహరణ తానే అని కొత్తగా వచ్చే వారికి ఇచ్చే సలహా కూడా ఒకటే అని.. అవకాశాలు రావు అని భయపడే బదులు గట్టిగా ప్రయత్నిస్తే, అవే అవకాశాలు మీ ఇంటి తలుపు తడతాయి అంటూ వెల్లడించారు.అలాంటి పాత్ర చేయాలని ఉంది..ఇంకా లానే మాట్లాడుతూ అలియా భట్ నటించిన గంగూభాయి కతియావాడి సినిమా తనకు చాలా ఇష్టం అని వెల్లడించింది. అలియా భట్ నటనకు ఫిదా అయిపోయానని.. ఆ పాత్రకు ఆమె ప్రాణం పోసిందని తెలిపింది. భవిష్యత్తులో తనకు కూడా అలాంటి పాత్రలు చేయాలని ఎంతో ఆశగా ఉందన్నారు.మరోవైపు కొద్ది రోజుల క్రితం ఎస్‌కేఎన్ మాట్లాడుతూ.. తెలుగులో తెలుగు వచ్చిన అమ్మాయిల కంటే తెలుగు రాని అమ్మాయిల్నే ఎక్కువగా ప్రేమిస్తుంటారు.. తెలుగమ్మాయిల్ని ఎంకరేజ్ చేస్తే ఏం జరుగుద్దో మాకు తెలిసి వచ్చింది. అందుకే ఇకపై తెలుగు రాని అమ్మాయిల్నే సపోర్ట్ చేయాలని నేను, సాయి రాజేష్ ఫిక్స్ అయ్యాం అంటూ ఎస్‌కేఎన్ వ్యాఖ్యానించారు.



## శ్రీలీలను లాక్కుపోయాడు.. ఇదొక చేదు అనుభవం

గ్లామర్ డాల్ శ్రీలీల చేదు అనుభవం ఎదురైంది. షూటింగ్ పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో కొంతమంది ఆకతాయిలు అత్యుత్సాహం కనబరిచారు. ఆమె చేయి పట్టుకుని బలవంతంగా లాగారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తెలుగులో వరుస చిత్రాల్లో నటిస్తున్న ఆమె బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైన విష యం తెలిసిందే. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ప్రేమ కథా చిత్రంలో శ్రీ లీల నటిస్తున్నారు.

# మేకప్ లేకపోతే ఈ హీరోయిన్ ఏంటీ ఇలా ఉంది




మేకప్ అంటే ముఖం మీద అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తుల సముదాయం. ఇది ప్రతి ఒక్కరి అభిరుచి మరియు అవసరాలను బట్టి మారుతూ ఉంటుంది. కొంతమందికి లైట్ మేకప్ నచ్చగా, మరికొందరికి హెవీ మేకప్ నచ్చుతుంది.హీరోయిన్ల మేకప్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. మేకప్ లేకుండా హీరోయిన్లు బయటకు రారు. కొంతమంది హీరోయిన్లు మేకప్ లేకుండా బయటకు వస్తే గుర్తించడం కాస్తా కష్టమే.సరిగ్గా ఇప్పుడు ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది. తాజాగా ఓ హీరోయిన్ మేకప్ లేకుండా బయటకు రావడంతో అభిమానులు ఆమెను గుర్తించడం కాస్తా కష్టతరం అయింది. ఆ హీరోయిర్ మరెవరో కాదు..అనన్య పాండే. బాలీవుడ్ యంగ్ హీరోయిన్స్ లిస్ట్‌లో అనన్య పాండే కూడా ఒకరు. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే కూతురుగా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండే , అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. జీరో సైజ్ బ్యూటీ పేరుతో అనన్య పాండే ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది.తాజాగా ఈ బ్యూటీ మేకప్ లేని ఫొటోలు కొన్ని వైరల్ అవుతున్నాయి. అనన్య పాండే జిమ్ క్యాజువల్ దుస్తుల్లో, మేకప్ లేకుండా కనిపించి అభిమానులకు షాకిచ్చింది. అనన్య పాండే మేకప్ లేని లుక్ చూసి చాలామంది ట్రోల్ చేస్తున్నారు. అసలు గుర్తుపట్టలేకపోతున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.అనన్య పాండే డార్క్ సర్కిల్స్ చూసి చాలామంది నెటిజన్లు ఆశ్చర్యపోయారు. మేకప్ లేకపోతే ఈ గుర్తుపట్టడం కాస్తా కష్టమే అంటూ కొందరు కామెంట్ చేస్తుండగా, మేకప్ లేకపోతే ఈ హీరోయిన్ ఏంటీ ఇలా ఉందంటూ మరికొందరు రియాక్ట్ అవుతున్నారు.ఇక అనన్య పాండే కెరీర్ విషయానికి వస్తే.. "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" సినిమా అనన్య పాండే కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఈ సినిమా తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారింది అమ్మడు. తెలుగులోనటించింది.

# రామరాజ్యాన్ని కనెక్ట్ చేస్తూ..



శ్రీరామనవమి సందర్భంగా చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి 'రామం' అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. 'ది రైజ్ ఆఫ్ అకిరా' అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ హీరో కథానాయకుడిగా నటిస్తున్నారు. ధర్మ సంస్థాపనకు యుద్ధం చేసిన రాముడి అడుగు జాడల్లో నడుస్తూ .. ఆయన చూపిన బాట ప్రపంచానికి ఆదర్శం అని చాటి చెప్పే వీరుడుకి సంబంధించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రానటువంటి ఓ గొప్ప యోధుడికి సంబంధించిన కథాంశంతో రూపొందుతోన్న సినిమా ఇది. టాలీవుడ్ లో పలువురి దర్శకుల దగ్గర పని చేసిన లోకమాన్యని ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. భారీ బడ్జెట్, అంతర్జాతీయ విలువలతో పాన్ ఇండియా మూవీగా 'రామం' సినిమాను రూపొందిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా 'రామం'చేశారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861